ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

FRIDAY 07ND NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 217 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 07 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 217 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఆసీస్‌ను చిత్తు చేసిన టీమిండియా

- నాలుగో టీ20లో సూపర్ విక్టరీ
- 48 పరుగుల తేడాతో విజయం

క్వీన్స్‌ల్యాండ్‌లోని కరారా ఓవల్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్ 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకుపోయింది. 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (30-24 బంతుల్లో 4 ఫోర్లు), మాథ్యూ షార్ట్ (25-9 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు) లు రాణించారు. జోష్ ఇంగ్లిష్ (12), టిమ్ డేవిడ్ (14), జోష్ ఫిలిప్ (10), గ్లెన్ మాక్స్‌వెల్ (2)లు విఫలం అయ్యారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ మూడు వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్, శివమ్ దూబెలు చెరో రెండు వికెట్లు తీశారు.

## బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ డిప్యూటీ సిఎం సిన్హా కారుపై దాడి



**పాట్నా,** అక్షరం న్యూస్)దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో

మిగతా 2వ పేజిలో..

## జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

- ఇందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది
- ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్
- సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదే
- ముస్లింలు కాంగ్రెస్‌కు ఇజ్జత్ అయితే.. మరి హిందువులో
- మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి



**హైదరాబాద్,** అక్షరం న్యూస్) గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో

మిగతా 2వ పేజిలో..

## గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా

- మీకు పదివేల లోపే ఓట్లు రాలుతాయి
- కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం సవాల్

హైదరాబాద్, అక్షరం న్యూస్) కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి సవాల్ విసిరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసిన అభ్యర్థికి 25 వేల ఓట్లు వచ్చాయని, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో 25 వేలకు ఒక్క ఓటు తగ్గకుండా తీసుకువస్తే..



మీరేం చెబితే అందుకు తాను సిద్ధం అని చెప్పారు. 25 వేల ఓట్లు బీజేపీ అభ్యర్థికి రాకపోతే.. తాను చెప్పింది చేయడానికి కిషన్ రెడ్డి సిద్ధమా? అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పదివేల లోపే బీజేపీకి ఓట్లు వస్తాయని పొన్నం ప్రభాకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడలో

మిగతా 2వ పేజిలో..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

## మూడ్రోజుల పాటు మందు బంద్

హైదరాబాద్ అక్షరం న్యూస్) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్‌లో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. నవంబర్ 9 సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు, బార్లు మూసివేయనున్నారు. అలాగే ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు నవంబర్ 14న ఉదయం 6 గంటల నుంచి లెక్కింపు




మిగతా 2వ పేజిలో..


## నేటి కేబినేట్ భేటీ వాయిదా..

### 12న జరపాలని నిర్ణయం

హైదరాబాద్, నేడు జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ నెల 12వ తేదీన తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. హైకోర్టు తీర్పు కారణంగా వాయిదా పడిన స్థానిక ఎన్నికలపై చివరిసారిగా జరిగిన కేబినెట్‌లోనూ క్లారిటీ రాలేదు. నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఈ నెల 12వ తేదీకి ప్రభుత్వం వాయిదా వేసింది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తున్నట్టు గత కేబినెట్ సమావేశం సందర్భంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లోని సెక్షన్ 21(3)ని తొలగించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు.

## వందేమాతరానికి 150 ఏళ్లు

- ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు
- నేడు ఢిల్లీలో వేడుకలను ప్రారంభించనున్న ప్రధాని




**న్యూఢిల్లీ,నవంబర్6 :** జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భం గా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిం చనుంది. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు నవంబర్ 7 నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. శు క్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు.

మిగతా 2వ పేజిలో..

## జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా సాగాలి

- చిన్న ఏమరుపాటు కూడా పనికి రాదు
- ఈ మూడు రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి
- ప్రతి ఓటరును కలిసి మన వాయిస్ వినిపించాలి
- బిఆర్ఎస్ దుష్ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టాలి
- మంత్రులు, పార్టీ నేతలకు సిఎం దిశానిర్దేశం



**హైదరాబాద్,** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ ఖచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెర్జీ కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జి

మిగతా 2వ పేజిలో..

## జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా సాగాలి

**మొదటిపేజీ తరువాయి...**

గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశంచేసినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలువబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు అందరూ మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారానికి గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించారు. మంత్రులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రోజుకో సర్వేను వదులుతూ ప్రజలను, ఓటర్లను బీఆర్ఎస్ సోషల్ మీడియా గందరగోళానికి గురి చేసేందుకు ప్రయత్నిస్తోందని, ఫీల్డ్ లో కాంగ్రెస్ కు బలం ఉందని, నవీన్ యాదవ్ మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని గ్రౌండ్ రిపోర్టులు చెబుతున్నాయని అన్నారు. ప్రచారానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉందని, ప్రతి గంటనూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఓటరుకు మన వాయిస్ చేరాలని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేర్చే బాధ్యతను మంత్రులు, పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజుల్లో పోల్ మేనేజ్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటి వరకు సాగిన ప్రచారంపై రివ్యూ చేశారు. ఈ సెగ్మెంట్ లో పోలింగ్ పర్సంటేజీ పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం ఈ రివ్యూలో సూచించినట్టు సమాచారం. ఇక్కడ మొత్తం 4,01,365 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2,08,561మంది, మహిళలు 1,92,779 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు. వీళ్లంతా 139 పోలింగ్ కేంద్రాల్లోని 407 పోలింగ్ బూత్ లలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ చాలా తక్కువగా పోలింగ్ శాతం నమోదవుతోంది.ఇక్కడ 2009 లో 52.76శాతం , 2014లో 50.18, 2018లో
45.59 2023లో 47.49 శాతం పోలింగ్ నమోదవుతోంది. దానిని పెంచడం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రం వరకూ వచ్చేలా చర్యలు తీసుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం చెప్పినట్టు సమాచారం. దీంతో పాటు బస్తీల వారీగా పరిస్థితిని కూడా సీఎం సమీక్షించినట్టు తెలుస్తోంది.

## బీహార్ తొలివిడతలో 60.13శాతం పోలింగ్

**మొదటిపేజీ తరువాయి...**

బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం
పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

## విద్యాసంస్థల సమాఖ్యకు ఎదురుదెబ్బ 8న సభకు పోలీసులు అనుమతి నిరాకరణ

హైదరాబాద్,నవంబర్6 ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 8న ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన స్వాంతన మహాసభకు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. సరూర్‌నగర్, ఉప్పల్, పరేడ్‌గ్రౌండ్ మైదానాల్లోనూ సభలకు అనుమతి నిరాకరించగా.. ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి సభలను అనుమతించడం లేదని.. ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించినట్లు తెలిపింది. దీనిపై సమాఖ్య ఈసీ మెంబర్స్ ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం ఉదయం హైకోర్టు ఈ అంశంపై అత్యవసర విచారణ జరుపనున్నది. ఎల్‌బీ స్టేడియంలో కాకపోతే సికింద్రాబాద్, ఉప్పల్, సరూర్‌నగర్ స్టేడియాల్లో సభను నిర్వహించుకునేందుకు అవకాశం ఇవ్వాలని పోలీసులను కోరగా.. అనుమతి నిరాకరించారు. 8వ తేదీన అధ్యాపకుల స్వాంతన సభను బండ్లగూడలోని అరోరా ఇంజినీరింగ్ క్యాంపస్‌కి మార్చాలని నిర్ణయించారు. శుక్రవారం హైకోర్టు ఇచ్చే తీర్పును బట్టి మహాసభను ఎక్కడ నిర్వహించాలనేది ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య నిర్ణయించనున్నది. తాజా పరిణామాల నేపథ్యంలో ఈ నెల 11న తలపెట్టిన విద్యార్థుల మహార్యాలీని 15వ తేదీకి వాయిదా వేసినట్లు ఈసీ కోర్ కమిటీ సభ్యులు వెల్లడించారు.

## 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**తిరుమల,నవంబర్6** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 21 తిరుమలలో శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి నవంబరు 20న తిరుచానూరులో పద్మావతి అమ్మవారిని దర్శించుకుని అనంతరం తిరుమలకు చేరుకుంటారు.ఆలయ సంప్రదాయం ప్రకారం నవంబరు 21న రాష్ట్రపతి ముందుగా శ్రీ వరాహస్వామి ఆలయాన్ని, తరువాత శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనం సమావేశ మందిరంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయనతో పాటు సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి...**

ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు. 'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకోని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్ ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురుంచి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.. హైద్రాబాద్ లో డిఫెన్స్ మీద లక్ష 40 వేల కోట్లు ఖర్చు పెట్టింది కేంద్రం.. అని వెల్లడించారు. పత్తి రైతులు ఆందోళన చెందొద్దు? మార్చి వరకు పత్తి కొంటాం.. కాంగ్రెస్ పార్టీ వి కూడా చాలా సార్లు డిపాజిట్ రాలేదు.. జూబ్లీహిల్స్ నాకు తెలుసు? అక్కడి ప్రజలు ఓటు వేసేది.. కౌంటింగ్ రోజు తెలుస్తుంది ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి.. రేవంత్ రెడ్డి మాటలను సిరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఆయన మాట్లాడుతూ పోతుంటారు మనం వింటూ పోవాలి.. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్ట్ మీద సిబిఐ దర్యాప్తు జరపాలి అని మేము అడుగుతున్నాం.. హై కోర్టులో కేసు నడుస్తుంది.. నేను కూడా ఢిల్లితో మాట్లాడతా.. ఢిల్లి స్థాయిలో ఒప్పందం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు జరిగింది. రేవంత్‌ను సీఎంగా కొనసాగించాలని రాహుల్‌కు ఇష్టం లేదని కేటీఆర్ అంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా

**మొదటిపేజీ తరువాయి...**

ప్రచారంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 'మా అభ్యర్థి యువకుడు, స్థానికుడు, ఉత్సాహవంతుడు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి అవకాశం ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. గతంలో అధికారంలో ఉండి కూడా అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు మావైపు ఉన్నారు. మేము అధికారంలోకి వచ్చి అందించిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరఫున సానుకూలంగా ఉన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని అభివృద్ధి చేయించు కుంటున్నారో.. ఇక్కడి ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధి చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ పెన్షన్లు ఇచ్చిన నిధులను కూడా లెక్క చెబితే.. అది అభివృద్ధి అవుతుందా?. అభివృద్ధి చేయడం అంటే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా డెవలప్ చేయడం. ఈ రెండు నెలల్లోనే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా 2500 కోట్ల అభివృద్ధి పనులను చేశామని అన్నారు. 'దివంగత మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదు. ఇక మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇక్కడ సమస్యలను రిప్రెంటేషన్ చేయడంలో విఫలమయ్యాడు. భవిష్యత్తులో జూబ్లీహిల్స్ సంబంధించిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కిషన్ రెడ్డికి సహకరించింది. అందుకే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గురుదక్షిణగా బీజేపీ అభ్యర్థిని బీఆర్ఎస్కు తాకట్టు పెట్టాడు. మీ ప్రచారం సరళి చూసిన ప్రజలు మీ సొంత ఎమ్మెల్యే రాజాసింగ్ బీఆర్ఎస్ పార్టీకి లొంగిపోయారని అంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీలో మీ ఓటు ఎటు వేసిన సరే అనే ప్రవర్తన కనిపిస్తుందని ప్రజలే అంటున్నారు. మీరు కేంద్ర మంత్రిగా ఉన్నారు.. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నారు. ఈ శాసనసభ నియోజకవర్గంలో కూడా మీ పార్లమెంట్ పరిధిలోకే వస్తది. మరి నా చాలెంజ్ కు కిషన్ రెడ్డి సిద్ధమా?. ప్రజల స్పందన చూస్తే కచ్చితంగా మెజారిటీతోనే జూబ్లీహిల్స్ గెలవబోతున్నాం' అని మంత్రి పొన్నం ధీమా వ్యక్తం చేశారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**అబోతు రాజు యాదవ్**

*మన ప్రగతి న్యూస్/ నర్సంపేట*

నర్సంపేట అంబేద్కర్ సెంటర్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సోల్తి సారయ్య, సోల్తి రవి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్ యాదవ్, పట్టణ అధ్యక్షులు గుండు రవి, నర్సంపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేశం,ఆధ్వర్యంలో జరిగిన బీసీ రిజర్వేషన్ దీక్షలో పాల్గొన్న బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు అబోతు రాజు యాదవ్ మాట్లాడుతూ ఈ దేశంలో ప్రతి రంగంలోనూ బీసీల కృషి అపారమైందే కానీ, ఫలితాలు మాత్రం అగ్రవర్ణాల చేతుల్లోనే నలుగుతున్నాయి. విద్య, ఉద్యోగం, రాజకీయాలు ప్రతి చోటా వారి ఆధిపత్య విత్తనం బలపడుతూనే ఉంది. మన హక్కులు మనకే దూరమవుతున్నాయి. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరుతో బీసీల వాటా మరింత తగ్గించడం, మనపై జరుగుతున్న అన్యాయం. మన కష్టానికి గౌరవం రావాలంటే మనం ఐక్యంగా ముందుకు రావాలి. మనం ఎంతమంది ఉన్నామో, అంత హక్కు మనకుండాలని ప్రతి ఒక్క బీసీ గుర్తించాలి." ఇప్పుడు సమయం వచ్చింది పార్టీలకతీతంగా అన్ని బీసీ సంఘాలు, ప్రజాసంఘాలు కలసి,ఎస్సీ%-%ఎస్టీ%-%మైనార్టీలతో చేతులు కలిపి, సామాజిక న్యాయం కోసం బలమైన ఉద్యమం కొనసాగించాలి. ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి, 42% బీసీ రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం ఆగదు.మన ఐక్యతే మన బలం ఎ అలాగే దీక్ష విరమింప చేయడానికి విచ్చేసిన ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ బీసీలు చేయవలసిన పోరాట మార్గాలను దిశ నిర్దేశం చేసి దీక్షను విరమింప చేయడం జరిగింది..దీక్షను విరమింప చేయడానికి వచ్చేసిన వారిలో కూరపాటి వెంకట్ నారాయణ , నర్సంపేట ప్రముఖ వైద్యులు డాక్టర్ జేయుడు, జనగాం కుమారస్వామి , గుంటి రామచందర్ , రుద్ర ఓం ప్రకాష్ , జీజుల సాగర్ , బంజారా జేఏసీ నాయకులు, గౌడ సంఘం పట్టణ అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు , చంద్రమౌళి గౌడ్, అల్లి రవి కురుమ, తెలంగాణ ఉద్యమకారులు మద్ది కాల రాంబాబు, యాదగిరి రజాక్ బైరి నాగరాజు, కొత్తగూడ మండల వివిధ బీసీ కులాల నాయకులు, గంగిరెద్దుల సంఘం మహబూబ్ జిల్లా అధ్యక్షులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మూడ్రోజుల పాటు మందు బంద్

**మొదటిపేజీ తరువాయి...**

పూర్తయ్యే వరకు, అవసరమైతే రిపోల్ రోజు కూడా వైన్ షాప్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20 ప్రకారం అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం.. సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రాంతాల్లో ఉన్న అన్ని వైన్ షాపులు, టాడీ దుకాణాలు సహా రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు, స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లు మూసివేయనున్నారు. ఈ ఆదేశాలు 9 సాయంత్రం 6 గంటల నుండి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు, అవసరమైతే రిపోల్ రోజు కూడా ఆంక్షలు కొనసాగుతాయి. ఈ ఆదేశాలు ప్రజాప్రతినిధుల చట్టం 1951 లోని సెక్షన్ 135-ప్రకారం జారీ చేయబడ్డాయని కమిషనర్ అవినాష్ మోహంతీ తెలిపారు.

## ప్రధాని మోడీతో సరదాగా సాగిన క్రికెటర్ల సంభాషణ

**చదువుకున్న స్కూళ్లకు వెళ్లి స్ఫూర్తి నింపాలని మోడీ సూచన**

**నూనె వాడకాలు తగ్గించేలా, ఒబిసిటీపైనా ప్రచారకర్తలుగా నిలవాలని హితవు**




**న్యూఢిల్లీ,నవంబర్6(** ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్-2025 లో విజేతగా నిలిచిన భారత జట్టు బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ వారితో సరదాగా ముచ్చటించారు. అలాగే వారికి పలు సూచనలు చేశారు. గెలుపు అనే ఉత్సాహంలో ఉండడంతో పాటు, ప్రజల్లో క్రేజీ ఏర్పడినందున దానిని పాజిటివ్‌గా ఉపయోగించాలన్నారు. ఎవరికి వారు తాము చదువుకున్న స్కూళ్లకు వెళ్లి అక్కడి విద్యార్థులతో ముచ్చటించాలన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపిన వారు అవుతారని ప్రధాని అన్నారు. అలాగే వారు కూడా మిమ్ములను చూసి స్ఫూర్తి పొందుతారని అన్నారు. వారినుంచి కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఆ తరవాత ఏవైనా మూడు స్కూళ్లను ఎంచుకుని సందర్శించాలన్నారు. అంతేగాకుండా నూనె ఉపయోగాలను తగ్గించడం, ఒబిసిటీ మీద ప్రచారం చేయడం వంటివి చేయాలని మహిళా క్రికెటర్లకు సూచించారు. ఈ క్రమంలో పలువురు తమ అభిప్రాయాలను మోడీతో పంచుకున్నారు. మోడీ పట్ల భారత స్టార్ క్రికెటర్ దీప్తి శర్మ అభిమానం చాటుకుంది. ఆయనను నేరుగా కలవాలని ఎన్నాళ్ల నుంచో ఎదురు చూస్తున్నానని.. ఇప్పటికి తన కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేసింది. ప్రధాని మోదీతో దీప్తి మాట్లాడుతూ.. 'మిమ్మల్ని కలవాలని ఎన్నాళ్లుగానో వేచి చూస్తున్నా. ఈరోజు నేను సంతోషంగా ఉన్నాను. 2017లో మీరు మాతో ఓ మాట చెప్పారు. అవరోధాలను అధిగమించి సవాళ్లను సమర్థవంతంగా పూర్తి చేసినవాళ్లే అసలైన ఆటగాళ్లు అని మీరన్నారు. కఠినంగా శ్రమిస్తే తప్పక ఫలితం వస్తుందని చెప్పారు. మీ మాటలు, సలహాలు మాలో స్ఫూర్తిని నింపాయి' అని దీప్తి శర్మ ప్రధాని మోదీతో పేర్కొంది. ఈ క్రమంలో మోదీ లార్డ్ హనుమాన్ టాటూ మీకెలా ఉపయోగపడుతుంది? అని దీప్తిని అడిగారు. ఆమె సమాధానం ఇస్తూ.. 'నా కంటే నేను హనుమాన్‌నే ఎక్కువగా నమ్ముతాను. నా ఆట మెరుగుపడటానికి ఆయన మీదున్న నా నమ్మకం, సానుకూల దృక్పథమే కారణం' అని దీప్తి బదులిచ్చింది. కాగా మహిళల వరల్డ్‌కప్-2025లో భాగంగా సౌతాఫ్రికాతో ÷నైల్లో దీప్తి శర్మ 58 పరుగులు చేయడంతో పాటు.. ఐదు వికెట్లు తీసి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించింది. టోర్నీ ఆసాంతం మంచి ప్రదర్శన కనబరిచి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా దీప్తి శర్మ నిలిచింది. మహిళల వన్డే వరల్డ్‌కప్ గెలిచిన హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని భారత బృందం బుధవారం ప్రధాని మోదీని ఆయన నివాసంలో కలిసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అమ్మాయిలతో ప్రధాని మోదీ సరదాగా ముచ్చటించారు. ప్రతి ప్లేయర్‌తో సంభాషించి వారి వద్ద నుంచి అనేక విషయాలను రాబట్టారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీకి ఓ ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. ప్రధానితో సంభాషణ సందర్భంగా టాపార్డర్ బ్యాటర్ హర్లీన్ డియోల్ ఓ ఆసక్తికర ప్రశ్న అడిగింది. 'మీ స్కిన్ ఎప్పుడూ చాలా గ్లోగా కనిపిస్తుంది. మీ స్కిన్ టోన్ రహస్యం ఏంటి సర్..?' అని ప్రశ్నించింది. ఈ ప్రశ్నతో అక్కడ నవ్వులు విరబూశాయి. ఇక ఊహించని ఈ ప్రశ్నకు ప్రధాని తొలుత ఆశ్చర్యపోయారు. 'నేను వాటి గురించి అంతగా ఆలోచించను' అంటూ సమాధానమిచ్చారు.

## చెల్లెలి పెళ్లి విషయంలో వివాదం

### ఆవేశంలో తండ్రి గొంతుకోసి హత్య చేసిన కొడుకు

**కాకినాడ,నవంబర్6** చెల్లెలి పెళ్లి విషయంలో తలెత్తిన వివాదంలో ఓ వ్యక్తి కన్న తండ్రిని గొంతు కోసి హత్య చేసాడు. ఈ దారుణ ఘటన తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని తొర్రేడులో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఒడిశాల అప్పారావు(49) ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతనికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె వివాహం కాగా.. చిన్న కుమార్తెకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల పెళ్లి సంబంధం రాగా.. రూ.2 లక్షలు కట్నంగా ఇవ్వాలని కోరారు. అంత మొత్తం ఇచ్చుకోలేనని తండ్రి అప్పారావు వెనుకడుగు వేశాడు. గురువారం ఈ విషయమై తండ్రితో కుమారుడు సాయికుమార్ వాగ్వాదానికి దిగాడు. ఆవేశంతో తండ్రి తలను గోడకేసి కొట్టాడు. అడ్డుకోబోయిన తల్లి, సోదరిని గదిలోకి నెట్టి తలుపు గడియపెట్టాడు. అంతటితో ఆగకుండా.. ఇంట్లో కూరగాయలు కోసే చాకుతో తండ్రి గొంతు కోశాడు. తీవ్రంగా గాయపడిన అప్పారావు అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. సీఐ ప్రసన్న వీరయ్య గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

## బిజెపిలో చేరిన కాంగ్రెస్ పార్టీ సిరిసేడు గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షులు దసరపు మధుకర్



కరీంనగర్/ఇల్లందకుంట/నవంబర్ 06/అక్షరం న్యూస్:

ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరపు మధుకర్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి బిజెపి నాయకులు మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. అనంతరం మధుకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఇందిరమ్మ ఇళ్లలో దళితులకు అవకాశం కల్పించలేదని అలాగే ఇల్లు ఉన్నవారికి కేటాయించారని అన్నారు. సాధారణ ఎన్నికల్లో ప్రణవ్ ఓటమి చెందడానికి కీలక పాత్ర పోషించిన మాజీ ప్రజాప్రతినిధి కనుసైగల్లోనే కాంగ్రెస్ పార్టీని నడిపిస్తున్నారని, మండల సీనియర్ నాయకులు మా దళిత జాతి బిడ్డలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని వీడి ఈటల రాజేందర్ సమక్షంలో దళితుల ఆత్మగౌరవం కోసం బిజెపిలో చేరానని మధుకర్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో తాహిర బేగం





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ నవంబర్6/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డిమండలపరిధిలోని మీసాన్ పల్లి బిక్కనూర్ గ్రామపంచాయతీ లో ఇందిరమ్మ పథకంలోమంజూరైన ఇంటి నిర్మాణాలుచేపడుతున్న లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో తాహీర బేగం ఎంపిఓ ప్రకాష్ తో కలిసి గురువారం పరిశీ లించారు ఈ సందర్భంగా ఆమె గ్రామస్థుల తో సమావేశమై ఇళ్లనిర్మాణ స్థితిగతులను తెలుసుకొని తమతమఇండ్లనుగడువులో గా పూర్తి చేయాలని సూచించారు త్వరిత గతిన ఇండ్లనిర్మాణాలు చేపడుతున్న లబ్ధి దారులకు గ్రీన్ ఛానల్ ద్వారా పరిశీలించి లబ్ధిదారులబ్యాంకు ఖాతాలో డబ్బులను జమచేయడం జరుగుతుందని తెలిపారు అనంతరం గ్రామస్తులు నూతన ఎంపీడీవో తాహిరా బేగంను శాలువాతో ఘనంగా స న్మానించారుఈకార్యక్రమంలో గ్రామపంచా యతీ కార్యదర్శిలు స్థానిక ప్రజాప్రతినిధు లు లబ్ధిదారులు గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే: మదన్ మోహన్



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 6/ అక్షరంన్యూస్:తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ స లహాదారుగా పదవి బాధ్యతలు స్వీకరించి నబోధన్ నియోజకవర్గఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డినిగురువారం సెక్రటేరియట్ గ్రౌండ్ ఫ్లోర్ లోని కార్యాలయంలో ఎల్లారెడ్డి నియోజక వర్గఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆయ నను మర్యాదపూర్వకంగాకలిసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

# సిఐటియు జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

సీపెల్లి రవీందర్ ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 06 (అక్షరం న్యూస్)

సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చీపెల్లి రవీందర్ పిలుపునిచ్చారు

ఈ సందర్భంగా ఓదెల గ్రామపంచాయతీ ఆవరణంలో సిఐటియు ఓదెల మండల కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్ ముఖ్య అతిథులుగా హాజరైనారు అనంతరం రవీందర్ మాట్లాడుతూ మాట్లాడుతూ. సిఐటియు పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలు 2025 నవంబర్ 15,16 తేదీలలో పెద్దపల్లిలో జరుగుతున్నాయి. మొదటి రోజు కార్మిక ప్రదర్శన, బహిరంగ సభ జరగనుంది. ఈ మహాసభల్లో సిఐటియు జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారు. రెండు రోజుల పాటు జరగనున్న మహాసభల్లో జిల్లాలోని 30 రంగాలు, 14 మండలాల నుండి 1000 మంది ప్రతినిధులు పాల్గొంటారనీ అన్నారు.



పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా గత 3 సంవత్సరాలుగా కార్మికుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించింది. విజయం సాధించింది. స్వతంత్ర కార్యాచరణతో పాటు ఐక్య పోరాటాలకు కేంద్ర బిందువుగా కృషి చేసింది. జిల్లాలోని మున్సిపల్, గ్రామ పంచాయితీ, అంగన్వాడీ, ఆశ, సింగరేణి ఎంప్లాయిస్, హమాలీ, బిల్డింగ్, కాంట్రాక్టు కార్మికులు, కార్మికులు, ఎంప్లాయిస్ తదితర రంగాల కార్మికుల వారి స్థానిక సమస్యలపై అనేక రూపాల్లో ఆందోళనలు, ఉద్యమాలు, పోరాటాలు, సమ్మెలు నిర్వహించింది. సమస్యలు పరిష్కరించింది. వేతన ఒప్పందాలతో పాటు విధి నిర్వహణలో కార్మికులు చనిపోయిన సందర్భంలో వారి కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించడానికి నికరంగా పోరాడింది. అయిన ఇంకా అనేక సమస్యలు జిల్లా కార్మికవర్గం ఎదుర్కొంటుంది. వాటి పరిష్కారానికి సిఐటియు జిల్లా మహాసభల్లో చర్చించి కార్యాచరణ రూపొందించడం జరుగుతుంది.నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులకు, ఉద్యోగులకు నష్టం చేసే విధానాలను అమలు చేస్తున్నది. 4 లేబర్ కోడ్స్ పేరుతో మన ముందుతరం కార్మికవర్గం పోరాడి సాధించిన కార్మిక చట్టాలను మార్చివేసి కార్మికులకు యజమానులకు బానిసలుగా చేస్తుంది. ప్రస్తుతం ఉన్న పనిదినాన్ని 12 గంటలకు మార్చడం, సమ్మె హక్కును నిర్వీర్యం చేయడం, సమిష్టి బేరసారాల హక్కును హరిస్తున్నది. పిఎఫ్. ఇఎస్ఐ. బోనస్, పెన్షన్, గ్రాట్యుట్ తదితర హక్కులను కాలరాస్తున్నది. సింగరేణి, ఎన్టీపీసీ, రైల్వే, ఎలసి తదితర ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి దేశ ఆర్థిక వ్యవస్థను పరాదినం చేస్తున్నది. దేశభక్తి ముసుగులో మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ కార్మికుల మధ్యన చీలికలు తెచ్చి కార్మిక, ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తుందనీ అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలంటే కార్మికవర్గ ఐక్యపోరాటాలు మరింత బలపడాలి. స్థానికంగా వివిధ రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే సమరశీల పోరాటాలు మరింత పెరగాలి. కార్మిక పోరాటాల వారధిగా ఉన్న సిఐటియు జిల్లా మహాసభల్లో ఈ అంశాలన్ని చర్చించి భవిష్యత్తులో జిల్లాలో బలమైన కార్మిక పోరాటాలకు రూపకల్పన చేస్తాము.కావున నిరంతరం కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటియు జిల్లా 4వ మహాసభల జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పైడిపల్లి నాగయ్య,ఆకుల నరేష్,మహేష్, లక్ష్మీనారాయణ,పద్మ,స్వరూప,సంద సదానందం, తిరుపతి,గుర్రాల సారయ్య,బద్రయ్య,ప్రమీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆటో బైక్ ఢీ వ్యక్తికి తీవ్రగాయాలు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 6/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి పట్టణ శివారులో నిమినీట్యాంక్ బండ్ (పెద్దచెరువుకట్ట) వద్ద గురువారంసాయంత్రం జరిగిన రోడ్డు ప్రమా దంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు స్థానికులు తెలిపిన వి వరాల ప్రకారంమండలపరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన భాస్కర్ ఎల్లారెడ్డి నుండి తిరిగి స్వగ్రామానికి వెళ్లే క్రమంలో పెద్ద చెరు వు కట్టపైఎదురుగా వస్తున్నఆటో ఢీకొట్టడం తో అతనికి తీవ్ర గాయాలు అయ్యా యని వెంటనే 108 అంబులెన్స్ కి కాల్ చేసి ప్రభు త్వ ఆసుపత్రికి తరలించినట్లుతెలిపారు ఈ ఘటనకు సంబంధించి ఇంకాపూర్తి వివరా లు తెలియాల్సి ఉంది.

## 'ఎస్ఎస్ఎంబి 29' మూవీపై వీడిన ఉత్కంఠ

**15న గ్రాండ్ ఈవెంట్ నిర్వహిస్తున్న రాజమౌళి**




ఇప్పుడు అంతటా మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న' ఎస్ఎస్ఎంబి 29' గురించే చర్చ. ఈ నెలలో సినిమాకు సంబంధించి పెద్ద అప్డేట్ ఇస్తా అని రాజమౌళి ప్రకటించిన నేపథ్యంలో కొన్ని రోజులుగా నెట్టింట ఈ సినిమా పై చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే సినిమా టైటిల్ వదులుతార లేక మహేష్ బాబు లుక్ రివీల్ చేస్తారా అని అభిమానులు ఆతురతగా ఎదురు చూస్తున్నారు. అయితే దీని కోసం రాజమౌళి పెద్ద ఈవెంట్ ప్లాన్ చేసారు. ఈ విషయాన్నీ అయన తనయుడు కార్తికేయ అధికారికంగా ప్రకటించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ నెల 15న ఈవెంట్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పోస్టు చేశారు. అలాగే ఈ సినిమా ఈవెంట్ ను 'జియో హాట్‌స్టార్' ఓటీటీ లో స్ట్రీమింగ్ కానుందంటూ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో తన ట్వీట్‌కు ఓటీటీ సంస్థ ఖాతాను కార్తికేయ ట్యాగ్ చేయడంతో దీనిపై క్లారిటీ వచ్చింది. జియోహాట్ స్టార్ ఈ వీడియోను పోస్టు చేస్తూ ఇండియాలో 'ఎస్ఎస్ఎంబి 29' ఈవెంట్ తమ ఓటీటీలోనే స్ట్రీమింగ్ అవుతుందని తెలిపింది.

## పోక్సో కేసులలో సాక్షులను వెంటనే హాజరుపర్చేందుకు పోలీసులు సహకరించాలి



జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం న్యాయమూర్తులు సమీక్ష

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 06/ అక్షరం లీగల్ న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు మీటింగ్ హాలులో జిల్లా అధికారులతో న్యాయమూర్తులు సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ. పెండింగ్ ఉన్న కేసులలో త్వరితగతీన సాక్షులను కోర్టుల వారీగా హాజరుపర్చాలని, స్పీడు డిస్పోజల్ కు సహకరించాలని, వారంట్ పెండింగ్ లో ఉన్న కేసులలో వారంట్ లు త్వరితగతిన అమలుపర్చాలని ,చెక్కు బౌన్స్ కేసులలో ఫిర్యాదుదారుల సహకారంతో అట్టి వారెంట్ లను అమలుపర్చాలని ,వర్షాలు అధికంగా కురుస్తున్నందున ఇల్లందు, మణుగూరు కోర్టు కాంపౌండ్ లను పరిశీలించాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.సరిత మాట్లాడుతూ ముఖ్యంగా పోక్సో కేసులలో సాక్ష్యం వెంటనే హాజరుపర్చేందుకు పోలీస్ అధికారులు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎం. రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కే.కిరణ్ కుమార్, మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. సాయి శ్రీ, ఎస్.పి.బిరుదు రాజు రోహిత్ రాజు, జాయింట్ కలెక్టర్ డి. వేణుగోపాల్ , భద్రాచలం ఏ.ఎస్పీ విక్రాంత్, డిసిఆర్బి డీఎస్పీ ఏం .మల్లయ్య స్వామి, కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు డిఎస్పీలు, ఎక్సైజ్ డిఎస్పి ,ఫారెస్ట్ అధికారులు ,మున్సిపల్ కమిషనర్ సుజాత, అన్ని డివిజన్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు, పాల్గొనగా , ఈ సందర్భంగా ఎస్పీ బిరుదు రాజు రోహిత్ రాజు ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సెప్టెంబర్ 13న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు పరిష్కరించిన ధర్మిలా కోర్టు కానిస్టేబుల్ లకు, కోర్టు లైజాన్ ఆఫీసర్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## కేజీఎఫ్' ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూత

శాండల్‌వుడ్‌లో విషాదం నెలకొంది. కన్నడ నటుడు, 'కేజీఎఫ్' ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా థైరాయిడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన నేడు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో కన్నడ సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. హరీశ్ రాయ్ తన సుదీర్ఘ నట జీవితంలో ఎన్నో సినిమాల్లో తనదైన నటనతో ప్రేక్షకులను మెప్పించారు. 'ఓం' (1995) సినిమాలో డాన్ రాయ్‌గా, 'కేజీఎఫ్' సిరీస్‌లో ఖాసిం చాచా గా ఆయన చేసిన పాత్రలు ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతాయి. మూడేళ్ల క్రితం ఒక ఇంటర్వ్యూలో హరీశ్ రాయ్ తన అనారోగ్య పరిస్థితిని వెల్లడించారు. ఆర్థిక సాయం చేయాలని ఆయన సినీ ప్రముఖులను కోరగా, పలువురు హీరోలు స్పందించి సహాయం అందించారు. కేజీఎఫ్‌లో హరీశ్ రాయ్ గడ్డం పెంచడానికి కూడా ఒక కారణం ఉంది. ఆ టైంలో అతడు క్యాన్సర్‌తో బాధ పడుతుండగా.. క్యాన్సర్ వలన గొంతు వాచిపోయింది. అది కనపడకుండా ఉండేందుకు గడ్డం పెంచానంటూ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చాడు.

# జిల్లాలో ఆరోగ్య సిబ్బంది కృషి వల్ల ఆరోగ్య వ్యవస్థ మరింత పటిష్టం

**జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సంతృప్తి వ్యక్తం చేసిన కేంద్ర సిఆర్ఎం బృందం**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా ప్రజా ఆరోగ్య పరిరక్షణ జిల్లా కలెక్టర్ : జితేష్ వి. పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్ 06/అక్షరం న్యూస్ : కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కొత్త ప్రమాణాలు సాధించాలన్నదే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం సిఆర్ఎం (కామన్ రివ్యూ మిషన్) బృందం జిల్లా ఆరోగ్య కార్యకలాపాలపై సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా ఆరోగ్య వ్యవస్థ, జాతీయ ఆరోగ్య మిషన్ కింద అమలవుతున్న వివిధ కార్యక్రమాలు, వైద్య సిబ్బంది పనితీరు, మరియు ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా సిఆర్ఎం బృంద సభ్యులు లిడా. గురిందర్ బీర్ సింగ్ , అడ్వైజర్ సిపిసి పీహెచ్సీ ఎన్.హెచ్.ఆర్ ఎస్సి మాట్లాడుతూ.... జిల్లాలో చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలు, ముఖ్యంగా మాతా,శిశు ఆరోగ్యం, వ్యాధి నియంత్రణ, గ్రామీణ ఆరోగ్య సేవల విస్తరణ, మరియు వైద్య సదుపాయాల మెరుగుదలపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తున్నారని, ఆరోగ్య సేవల నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని బృందం అభిప్రాయపడింది. సిఆర్ఎం బృందం జిల్లాలో ఐదు రోజులపాటు పర్యటించి, జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి కొత్తగూడెం, ఎంసిహెచ్ రామవరం, ఏరియా ఆసుపత్రి భద్రాచలం, సిహెచ్ సి చర్ల, ఇల్లందు, గుండాల, ఎస్ఎన్పురం, సుజాతనగర్, యుపిహెచ్ సి శేఖర్ బంజరా, రామవరం, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లు లచ్చగూడెం, ముత్తాపురం, నమిడిగూడెం, ధన్బాద్, చాతకొండ, తెగడ, దానవాయిపేట తదితర ఆరోగ్య కేంద్రాలు, అలాగే టీ హబ్ కొత్తగూడెం, సెంట్రల్ మెడిసిన్ స్టోర్, క్రిటికల్ కేర్ బ్లాక్ కొత్తగూడెం కేంద్రాలను సందర్శించి ఆరోగ్య సేవలను పరిశీలించింది. బృంద సభ్యులు తమ పరిశీలన వివరాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో వివరించారు. వైద్య సిబ్బందికి తరచూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పిలు సమర్థవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు.

సిఆర్ఎం బృందం చేసిన సూచనలను సత్వరమే అమలు చేయాలీ జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ....సిఆర్ఎం బృందం చేసిన సూచనలను సత్వరమే అమలు చేయాలని, జిల్లా ఆరోగ్య సేవల నాణ్యతను మరింత బలోపేతం చేయడానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపు, వైద్య సేవల సులభ ప్రాప్యత, మరియు అన్ని స్థాయిల్లో సమన్వయం కలిగి కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన సూచించారు. జిల్లా ఆరోగ్య సిబ్బంది కృషితో జిల్లా ఆరోగ్య వ్యవస్థ మరింత పటిష్టంగా ముందుకు సాగుతుందని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా ప్రజా ఆరోగ్య పరిరక్షణలో కొత్త ప్రమాణాలు సాధించాలన్నదే లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. సిఆర్ఎం బృందంలో, డా. బి. వెంకట శివారెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎయిమ్స్ ,మంగళగిరి, డా. అజయ్ పాండే అసిస్టెంట్ ప్రొఫెసర్ పీఆర్సీ లక్నో, డా. అంకిత కాంకర్య అసిస్టెంట్ ప్రొఫెసర్ చండీగఢ్, డా. అనర్ సింగ్ డాకర్ సీనియర్ కన్సల్టెంట్ ఎన్ . హెచ్.ఎం పాలసీ మరియు డా. కల్పనా భవానియ సీనియర్ కన్సల్టెంట్ సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.జయలక్ష్మి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సైదులు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మధువరన్, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్

## ప్రతి వైద్య విద్యార్థి విద్యా ప్రయాణంలో కాడావెరిక్ ప్రమాణ స్వీకారం ఒక విశిష్టమైన మైలురాయి

- శరీరదాతల నిస్వార్థ సేవలకు గౌరవ సూచకంగా నివాళులు అర్పించిన వైద్య విద్యార్థులు
- శరీర దానం మానవత్వానికి చిహ్నం ప్రిన్సిపల్ డాక్టర్ : శ్రీహరిరావు
- ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కాడావెరిక్ ప్రమాణ స్వీకార కార్యక్రమం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్ 06/అక్షరం న్యూస్ : శరీర దానం మానవత్వానికి చిహ్నమని కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరిరావు పేర్కొన్నారు. కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ తమ కొత్త బ్యాచ్ వైద్య విద్యార్థుల కోసం కాడావెరిక్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ప్రతి వైద్య విద్యార్థి విద్యా ప్రయాణంలో ఒక విశిష్టమైన మైలురాయిగా నిలుస్తుందనీ, మానవ దేహం పట్ల గౌరవం, బాధ్యత మరియు వైద్య నైతికత పట్ల అవగాహనను పెంపొందించడంలో ఈ కార్యక్రమం ముఖ్య పాత్ర పోషిస్తుంది అని ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరిరావు అన్నారు. వైద్య విద్యా ప్రక్రియలో మానవ దేహం చేసిన అపారమైన సహకారాన్ని గుర్తుచేస్తూ, ఈ కార్యక్రమం భవిష్యత్ వైద్య నిపుణుల్లో మానవతా విలువలను నాటే ప్రేరణగా నిలిచిందనీ, కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు సమిష్టిగా కాడావెరిక్ ప్రమాణం స్వీకరించి, శరీరదాతల దేహాలను అత్యున్నత గౌరవం, గాంభీర్యం మరియు సమగ్రతతో చూడాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా శరీరదాతల నిస్వార్థ సేవలకు గౌరవ సూచకంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉప ప్రిన్సిపల్ మాట్లాడుతూ, శరీర దానం యొక్క పరమార్థం మరియు మానవతా ప్రాధాన్యతను ప్రత్యేకంగా వివరించారు. శరీర దానం మానవత్వానికి చిహ్నమని, దాతలు సమాజానికి అందిస్తున్న ఈ నిబద్ధత వైద్య విద్యా అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్నారు. కళాశాల వైద్య విద్యా పరిశోధనలకు తమ అమూల్య దేహదానం ద్వారా సహకరించిన దాతల కుటుంబాలకు కళాశాల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల్లో మానవతా సేవ పట్ల చైతన్యాన్ని పెంపొందించి, దేహదానం అనే మహోన్నత కర్మకు ప్రేరేపించడంలో సంస్థ అంకితభావంతో ఉందని ఉప ప్రిన్సిపల్ తెలిపారు. అదేవిధంగా, మా కళాశాలకు శరీర దానం కార్యక్రమంలో నిరంతర మద్దతు అందించిన ఝాన్సిరాణి కంటి మరియు శరీర దానం ట్రస్ట్‌కు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి అవగాహన కార్యక్రమాల ద్వారా కళాశాలకు శరీర దానాలు పెరిగి, వైద్య విద్యార్థులకు అనుభవాధారిత విద్యకు దోహదం అవుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి అనాటమీ డాక్టర్ ప్రసన్న, వైద్య కళాశాల ఉపాధ్యాయులు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## డబ్ల్యూపీఎల్ 2026 రిటెన్షన్ లిస్ట్ విడుదల..



మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు సంబంధించిన రిటెన్షన్ లిస్ట్ విడుదలైంది. నవంబర్ 6, గురువారం రిటెన్షన్ గడువు ముగియడంతో అన్ని ఫ్రాంఛైజీలు తాము అట్టిపెట్టుకున్న, విడుదల చేసిన ఆటగాళ్ల వివరాలను ప్రకటించాయి. ఈసారి రిటెన్షన్స్‌లో కొన్ని సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఇటీవలి మహిళల ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, ఢిల్లీ క్యాపిటల్స్ మాజీ కెప్టెన్ మెగ్ లానింగ్ను కూడా వారి వారి జట్లు విడుదల చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. డబ్ల్యూపీఎల్ 2026 మెగా వేలం ఈ నెలాఖరు (నవంబర్ 27)లో జరగనుంది. ఈ సందర్భంగా ఏ జట్టు ఎంత మందిని రిటైన్ చేసుకుంది, విడుదలైన స్టార్ ప్లేయర్‌ల వివరాలు చూద్దాం. మహిళల ప్రీమియర్ లీగ్ 2026 కోసం రిటెన్షన్ గడువు ముగిసింది. ఈసారి గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఫ్రాంఛైజీలు కొన్ని అనూహ్య నిర్ణయాలు తీసుకున్నాయి. ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన దీప్తి శర్మతో పాటు, సౌతాఫ్రికాను ఫైనల్ వరకు తీసుకెళ్లిన లారా వోల్వార్ట్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్‌కు చేర్చిన కెప్టెన్ మెగ్ లానింగ్?లను వారి జట్లు విడుదల చేయడం గమనార్హం. ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు గరిష్టంగా ఐదుగురు ఆటగాళ్ల చొప్పున రిటైన్ చేసుకున్నాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నలుగురు ఆటగాళ్లను, గుజరాత్ జెయింట్స్ ఇద్దరు ఆటగాళ్లను రిటైన్ చేసుకోగా, యూపీ వారియర్స్ కేవలం ఒక్కే ఒక్క ప్లేయర్?ను మాత్రమే అట్టిపెట్టుకుంది. ఫ్రాంఛైజీలు అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు, వారికి కేటాయించిన సొమ్ము వివరాలు తెలుసుకుందాం. ముంబై ఇండియన్స్ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (రూ.2.5 కోట్లు), హీలీ మాథ్యూస్ (రూ.1.75 కోట్లు), నట్-సైవర్ బ్రంట్ (రూ.3.5 కోట్లు)తో సహా ఐదుగురిని రిటైన్ చేసుకుంది. ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే, ప్రపంచకప్ అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కంటే ఇంగ్లాండ్ క్రికెటర్ నట్ సైవర్-బ్రంట్‌కే ఎక్కువ ధర కేటాయించారు. మెగ్ లానింగ్‌ను రిలీజ్ చేసిన ఢిల్లీ.. ఎనాబెల్ సదర్లాండ్, మారిజన్నె కాప్, జెమిమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, నిక్కీ ప్రసాద్ లను రిటైన్ చేసుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్మృతి మంధాన (రూ.3.5 కోట్లు), ఎలిస్ పెర్రీ (రూ.2 కోట్లు), రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్ లను అట్టిపెట్టుకుంది. ఈ మెగా వేలం ప్రక్రియ నవంబర్ 27, 2025న నిర్వహించనున్నట్లు సమాచారం. జట్లకు ఆర్టీఎం కార్డుల విషయంలో పెద్ద తేడాలు ఉన్నాయి. ఆర్టీఎం కార్డులు ఏ జట్టుకు అందుబాటులో లేవు. గతంలో ఉన్న నియమం ప్రకారం.. యూపీ వారియర్స్ 4 ఆర్టీఎం కార్డులతో, గుజరాత్ జెయింట్స్ 3 ఆర్టీఎం కార్డులతో, ఆర్‌సీబీ 1 ఆర్టీఎం కార్డుతో వేలంలోకి దిగనున్నాయి. ఎంఐ, డీసీలకు మాత్రం ఎలాంటి ఆర్టీఎం కార్డులు అందుబాటులో లేవు. డబ్ల్యూపీఎల్ చరిత్రలో మొదటిసారి ముంబై ఇండియన్స్, రెండోసారి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, మూడోసారి (2025) మళ్లీ ముంబై ఇండియన్స్ టైటిల్ గెలిచాయి.

## మోడల్ అంగన్‌వాడీ రూపకల్పనలో భాగస్వామ్యం అవ్వండి

- డిజైన్ ప్రతిపాదనలను నవంబర్ 12 సాయంత్రం 5 గంటలలోగా సమర్పించాలి
- అంగన్‌వాడీలను ఆదర్శ ప్రదేశాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యం జిల్లా కలెక్టర్ : జితేష్ వి. పాటిల్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్ 06/అక్షరం న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునికంగా, సురక్షితంగా, పిల్లల స్నేహపూర్వక వాతావరణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో "మోడల్ అంగన్‌వాడీ డిజైన్ ఛాలెంజ్" కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రస్తుత అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించినప్పుడు, సౌకర్యాలు, భద్రత, సౌందర్యం, ప్రాప్యత మరియు పర్యావరణ స్థిరత్వం వంటి అంశాలలో మెరుగుదలకు విస్తృత అవకాశాలు ఉన్నట్లు గుర్తించామని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ప్రారంభ బాల్య సంరక్షణ మరియు విద్య కోసం అంగన్‌వాడీలను ఆదర్శ ప్రదేశాలుగా అభివృద్ధి చేయడమే ఈ డిజైన్ ఛాలెంజ్ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ వివరించారు. డిజైన్ రూపకల్పనకు మొత్తం వ్యయం రూ.12 లక్షల నుండి రూ.20 లక్షల మధ్య (కన్సల్టెన్సీ ఫీజులతో సహా) ఉండాలని సూచించారు. బిల్ట్అప్ ఏరియా సుమారు 600 చదరపు అడుగులు ఉండి, ఆట స్థలం, అధ్యయన ప్రాంతం, వంటగది, నిల్వ గది మరియు టాయిలెట్ వంటి అన్ని అవసరమైన సదుపాయాలు కలిగి ఉండాలని చెప్పారు. అలాగే ఈ డిజైన్ 30%-%40 మంది పిల్లలు మరియు 10 మంది పెద్దలు సౌకర్యవంతంగా ఉపయోగించగల విధంగా ఉండాలని సూచించారు. డిజైన్ సమర్పించే ఆర్కిటెక్టులు మరియు కన్సల్టెంట్లు ప్రాజెక్ట్ రూపకల్పనతో పాటు అమలు దశలో సాంకేతిక సహకారం అందించగల సామర్థ్యం కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపికైన ఉత్తమ డిజైన్ జిల్లాలోని ఇతర అంగన్‌వాడీ కేంద్రాలకు నమూనా ప్రాజెక్టుగా ఉపయోగించబడుతుందని తెలిపారు.డిజైన్ ప్రతిపాదనలను 2025 నవంబర్ 12 సాయంత్రం 5 గంటలలోగా సమర్పించవలసి ఉంటుందని చెప్పారు. ఆసక్తి గల ఆర్కిటెక్టులు తమ ప్రతిపాదనలు collector-bdd@telanana.gov .in అనే ఇమెయిల్‌కి పంపవచ్చని తెలిపారు.

## జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురైషి




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 6 / అక్షరం న్యూస్ -: కొత్తగూడెం కేంద్రంగా కొత్తగూడెం క్లబ్లో ఈనెల 12న (బుధవారం) ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చొరవ సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో జరిగే ఈ జాబ్ మేళాకు 50కి పైగా కంపెనీలు హాజరవుతున్నాయని, జిల్లా నలు మూలల నుండి నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి పిలుపునిచ్చారు. యువత పోస్టర్ లో క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

మూడు వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్ మేళా నిరుద్యోగుల పాలిట వరంగా మారుతుందని, ఆర్థికంగా స్థిరపడేందుకు అవకాశం ఉంటుందన్నారు. 10వ తరగతి పాస్ అయిన వారి నుండి మొదలుకుని, ఐటిఐ, డిప్లొమా, ఫార్మసీ, ఎంబిఏ, ఎంసిఏ, గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేట్, బిఇ, బిటెక్, ఎంటెక్, తదితర చదువులు చదివిన వారంతా ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందేందుకు హాజరుకావచ్చని చెప్పారు. కనీసం రూ.13 వేల నుండి మొదలుకుని రూ.10 లక్షల వరకు నెల ప్యాకేజీతో జీతాలు వచ్చే అవకాశం ఉందని, దిగ్గజ సాఫ్ట్వేర్, ఫార్మసీ కంపెనీలతో పాటు పలు కంపెనీలు వస్తున్నాయని చెప్పారు. జాబ్ మేళాకు హాజరయ్యేందుకు ముందుగా రిజిస్ట్రేన్ చేయించుకోవాల్సి ఉంటుందని, క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని చెప్పారు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వీలుకాని వారు కూడా హాజరైనప్పుడు నేరుగా స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకుని జాబ్మేళాలో పాల్గొనవచ్చని, ఒక్కొక్క అభ్యర్థి కనీసం 5 కం పెనీలు నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు అయ్యే విధంగా టోకెన్ పాస్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని, ఉద్యోగానికి



అభ్యర్థులు ఎంపికైన వెంటనే అక్కడికక్కడే ఆయా కంపెనీలు ఉద్యోగం కల్పిస్తున్నట్లు ఒప్పంద పత్రాలను కూడా ప్రముఖుల చేతుల మీదుగా అందిస్తారని నయీమ్ ఖురైషి చెప్పారు.

## నవంబర్ 20 లోగా రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలి జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు

పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -06 అక్షరం న్యూస్

జిల్లాలోని వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తులు, సంస్థలు రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు -2025 కొరకు ఈనెల 20లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హులైన దివ్యాంగ వ్యక్తులు, దివ్యాంగుల కోసం పనిచేసే సంస్థల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని, హైదరాబాద్ లో జరగనున్న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం-2025 సందర్భంగా రాష్ట్రస్థాయి లో ఎంపికైన వారికి రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారిక అవార్డును అందించడం జరుగుతుందని తెలిపారు.

ఇతర వివరాలకు 9440852495 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు ఆ ప్రకటనలో తెలిపారు.

## హుజురాబాద్‌లో వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని రద్దు చేయాలి

- బీసీ జేఏసీ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్.
- హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత.



కరీంనగర్/హుజురాబాద్ /నవంబర్ 06/అక్షరం న్యూస్:

హుజురాబాద్ వద్ద వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణంకొరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వము టెండర్ నోటీసు జారీ చేసియున్నారు. ఇట్టి డంపింగ్ యార్డ్ నిర్మాణం వలన హుజూరాబాద్ పరిసర ప్రాంతాలలో వాతావరణ కాలుష్యం ఏర్పడి ఇక్కడి ప్రజలు, జీవరాసులు తీవ్ర అనారోగ్యానికి గురి కాబడే అవకాశం ఉన్నందున ఇట్టి డంపింగ్ యార్డ్ నిర్మాణము రద్దు కొరకు గురువారం రోజు బీసీ జేఏసీ,బీసీ ఆజాది ఫెడరేషన్, ప్రజాసంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కింసారపు సమ్మయ్య హుజరాబాద్ మెమోరాండం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న మాట్లాడుతూ.. ఇక్కడి పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకో వలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నదని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ ఇబ్బంది కలిగించే ఇటువంటి వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణం రద్దు కొరకు మున్సిపల్ కమిషనర్ హుజురాబాద్ అడ్మినిస్ట్రేషన్ మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వం కు తగు సిఫారసు చేసి ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మాణము జరుగకుండా చర్యలు గైకొనబడునట్లు చూడగలరని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రజాసంఘాల నాయకులు ఆకుల సదానందం, కొలిపాక శంకర్, బీసీ అజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్, తాటిపాముల కనకయ్య, రామ్ సారయ్య, మహమ్మద్ ఖలీద్ హుస్సేన్, గౌరీశెట్టి సాంబయ్య, దొంత హరికిషన్, వేల్పుల రత్నం, పెద్దపేట రమేష్, మండల వీరస్వామి, భారత ప్రభాకర్, దాసరి మల్లేశం, గోస్కుల మధుకర్, గరవేణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు సాధించేదాకా పోరాటం ఆగదు

### పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష



పెద్దపల్లి టౌన్ నవంబర్ 06 అక్షరం న్యూస్

రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలైన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా చేపట్టిన ఉద్యమం పట్ల పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష తన దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. బీసీ మౌన దీక్షతోపాటు పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ నూతన కమిటీ నియామకం సందర్భంగా గురువారం పట్టణంలోని అమర్ నగర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం మౌన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ బీసీలందరూ అంతర్గతంగా తమ బలాన్ని గుర్తించుకుని,ఐక్యతను చాటాలని, ఒక్కతాటి మీదకి వచ్చి గల్లీల నుంచి ఢిల్లీ వరకు తమ గొంతును బలంగా వినిపించాలని పిలుపునిచ్చారు.42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రాజకీయ ఒత్తిడి పెంచాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.కొందరు తమ హక్కులను కాలరాసేందుకు, ఎన్నికల టిక్కెట్లు లేదా చిన్న ప్రయోజనాల పేరిట ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని విమర్శించారు.బీసీలు అందరూ మేల్కొని, తమ హక్కులైన 42 శాతం రిజర్వేషన్లను తామే సాధించుకునే శక్తిని నిరూపించాలని ఉద్ఘాటించారు.ఈ ఉద్యమాన్ని గ్రామ,గల్లీ స్థాయి నుంచి ప్రతి గడపకూ తీసుకువెళ్లేందుకుగాను, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నల్లవేణి శంకర్, జిల్లా మహిళా కన్వీనర్ గా సిరవేన స్వప్న,జిల్లా కన్వీనర్లుగా శైలేంద్ర కొమరయ్య యాదవ్,దెల్ల భూమేష్, గుడ్ల సమ్మయ్య, మీడియా ఇన్చార్జిగా అబ్దుల్ మాలిక్ ను నియమించినట్లు ప్రకటించారు. ఈ మేరకు వారికి దాసరి ఉష నియమాక పత్రాలను అందజేశారు. రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ మౌన దీక్షకు జిల్లా దళిత సంఘాల నాయకులు కూడా పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ నాయకులు నల్లవేణి శంకర్,శిలారపు పర్వతాలు యాదవ్, సలేంద్ర కొమురయ్య, సిలవేరు స్వప్న,మంద భాస్కర్ యాదవ్, శివంగారి సతీష్,కావేటి రాజగోపాల్, బొంకూరి సురేందర్ సన్నీ, ఆక్కపాక తిరుపతి,తాంద్ర సదానందం,కంకటి శ్రీనివాస్, భూమేష్,మిట్టపల్లి శ్రీనివాస్,పోసాని శ్రీనివాస్,జ్యోతి,సిపల్లి రవీందర్ తోపాటు తదితర బీసీ,ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

# గురుకుల నిర్వహణ విధులు సమర్ధవంతంగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి
- ఎస్సీ సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్-06 అక్షరం న్యూస్

గురుకుల నిర్వహణ విధులు సమర్ధవంతంగా చేపట్టాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎస్సీ సంక్షేమ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు తొలగించాలని, సెప్టిక్ ట్యాంక్ లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని, పారిశుధ్య నిర్వహణ కోసం స్థానిక పంచాయతీ లేదా మున్సిపల్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు.

ఎస్సీ వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో ఖాళీలు ఎక్కువగా ఉన్నాయని, విద్యార్థులను భర్తీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు అందరూ పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు ఎవరైతే చదువులో వెనుకబడి ఉన్నారో వారిపై సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రత్యేకంగా ట్యూటర్లను ఏర్పాటు చేసి బోధన అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెన్యూ వసతి గృహాలు తప్పనిసరిగా పాటించాలని, నాణ్యమైన ఆహారాన్ని తప్పక అందించాలని ఆదేశించారు.

ఫ్రీ పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తుల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహ సంక్షేమ అధికారులు తమకు కేటాయించిన మండలాల్లోని పాఠశాలలను సందర్శించి సంబంధిత ప్రధానోపాధ్యాయులు, మండల అధికారులను సంప్రదిస్తూ విద్యార్థులంతా తప్పనిసరిగా ఫ్రీ పోస్టు మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని అన్నారు. సంక్షేమ శాఖ అధికారులంతా సమయ పాలన పాఠశాల విధులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం.రవీందర్, సహాయ సంక్షేమ అధికారి శ్రావణ్ కుమార్, వసతి గృహ సంక్షేమ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.సి. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ విధులు సమర్ధవంతంగా చేపట్టాలి

- .జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సంక్షేమ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి
- ఎస్సీ సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్-06 అక్షరం న్యూస్

ఎస్.సి. సంక్షేమ వసతి గృహాల నిర్వహణ విధులు సమర్ధవంతంగా చేపట్టాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ఎస్సీ సంక్షేమ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు తొలగించాలని, సెప్టిక్ ట్యాంక్ లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని, పారిశుధ్య నిర్వహణ కోసం స్థానిక పంచాయతీ లేదా మున్సిపల్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు.ఎస్సీ వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో ఖాళీలు ఉన్నాయని, విద్యార్థులను భర్తీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు అందరూ పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులు ఎవరైతే చదువులో వెనుకబడి ఉన్నారో వారిపై సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రత్యేకంగా ట్యూటర్లను ఏర్పాటు చేసి బోధన అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెన్యూ వసతి గృహాలు తప్పనిసరిగా పాటించాలని, నాణ్యమైన ఆహారాన్ని తప్పక అందించాలని ఆదేశించారు.ఫ్రీ పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తుల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహ సంక్షేమ అధికారులు తమకు కేటాయించిన మండలాల్లోని పాఠశాలలను సందర్శించి సంబంధిత హెడ్ మాస్టర్ మండల అధికారుల సంప్రదిస్తూ విద్యార్థులంతా తప్పనిసరిగా ఫ్రీ పోస్టు మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని అన్నారు. సంక్షేమ శాఖ అధికారులంతా సమయ పాలన పాఠశాల విధులు సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం.రవీందర్, సహాయ సంక్షేమ అధికారి శ్రావణ్ కుమార్, వసతి గృహ సంక్షేమ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి జిల్లా పరిషత్ స్కూల్లో కాంప్లెక్స్ స్థాయి సమీక్షా సమావేశం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ టి పి సి కాంప్లెక్స్ స్థాయి సమీక్షా సమావేశం ను గురువారం ఎన్ టి పి సి ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేశం పాల్గొని విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచే విధంగా ప్రతి ఉపాధ్యాయులు పని చేయాలని, ఎఫ్ ఆర్ ఎస్ హాజరు శాతం పెంచాలని అన్నారు.

ఈ సమీక్ష సమావేశం లో డి ఆర్ పి రవి పాల్గొని ఫౌండేషన్ లీటరసీ అండ్ నుమారసీ ప్రగతి పై ఉపధ్యాయులతో చర్చించారు, మిడ్ లైన్ టెస్ట్ కోసం విద్యార్థులను సంశిద్దాత చేయటం టీచర్ సపోర్ట్ గ్రూప్ పిల్లల పై ప్రత్యేక శ్రద్ద పెట్టి ప్రగతిని పెంపొందించడం మొదలైన యాక్షన్ స్టెప్స్ ను తీసుకొని పాఠశాల లో కొనసాగించడానికి ఈ సమావేశం లో నిర్ణయించడం జరిగింది,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జయరాజు కాంప్లెక్స్ లోని పాఠశాలల యెక్క ప్రగతిని ఈ సందర్బంగా సమీక్షించారు,ఈ సమావేశం లో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రామ్ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దుల్కర్ కాంత మూవీ ట్రైలర్ విడుదల




మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ , దగ్గుబాటి రానా మల్టీస్టారర్‌గా వస్తున్న చిత్రం 'కాంత'. ఈ సినిమాకు తమిళ దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. సముద్రఖని కీలక పాత్రలో నటిస్తున్నాడు. స్పిరిట్ మీడియా, వేఫేరర్ ఫిల్మ్స్ పతాకాలపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 1950 మద్రాస్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం నవంబరు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. 'ఊదిపడేయ డానికి నేను మట్టిని కాదు.. పర్వతాన్ని..' అంటూ దుల్కర్ చెప్పే డైలాగులు ఆకట్టుకుంటున్నాయి.

## మెడి వాయిసెస్ వైద్య రంగ మ్యాగ్జిన్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -06 అక్షరం న్యూస్

మెడి వాయిసెస్ వైద్య రంగ మ్యాగ్జిన్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శుక్రవారం సమీకృత కలెక్టరేట్ లోనే తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్ , మెడ్ వాయిసెస్ మ్యాగజైన్ కో ఫౌండర్ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా కృషి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅఆ సుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలిఅధిక మధుమేహం ఉన్నవారికి కంటి పరీక్షల నిర్వహణకు కార్యాచరణ
- పి.హెచ్.సి, సబ్ సెంటర్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి
- వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -06 అక్షరం న్యూస్

జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, అక్టోబర్ నెలలో 263 ప్రసవాలు జరిగాయని, జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరగడం పట్ల కలెక్టర్ వైద్యులను అభినందించారు. ప్రసవం తర్వాత కూడా బాలింత, శిశువు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. ఆర్.బీ.ఎస్.కే బృందాలు రెగ్యులర్ గా ప్రభుత్వ స్కూల్స్ ను తనిఖీ చేస్తూ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆర్.బి.ఎస్.కే బృందాలు సందర్శించినట్లుగా పాఠశాలల కు సర్టిఫికెట్ జారీ చేయాలని, సదరు వివరాలు ఆన్ లైన్ లో నమోదు జరిగేలా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బలహీనంగా, పోషక లోపాలతో ఉన్న పిల్లల కోసం రామగుండంలో ఎన్.ఆర్.సి ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఎన్.ఆర్.సి సెంటర్ ఏర్పాటు, స్టాఫ్ నియామకం కొరకు నిధులు మంజూరు చేయాల్సిందిగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు.

జిల్లాలో పాజిటివ్ గా తేలిన టిబి కేసుల వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్, అవసరమైన చికిత్స, ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ టీబీ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో టీబీ వ్యాధిగ్రస్తులు లేని పక్షంలో టిబి రహిత గ్రామాలను ప్రకటించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకం చర్యలు చేపట్టామని, ఎవరైనా వైద్యులు అందుబాటులో ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని నేరుగా నియమించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, కంటి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని, వీటిని ప్రజలు పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో నిబంధనల మేరకు పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. కాంట్రాక్ట్ ఏజేన్సీ పై ప్రత్యేక శ్రద్ధ పెడుతూ నిర్దిష్ట సంఖ్యలో పారిశుధ్య కార్మికులు విధులకు హాజరయ్యేలా చూడాలని, ఆసుపత్రి పరిసరాలు ప్రాంగణం రెగ్యులర్ గా క్లీన్ చేసుకోవాలని అన్నారు. రామగుండం కు కేంద్రీకృత డ్రగ్ స్టోర్ తరలింపుకు చర్యలు తీసుకోవాలని అనువైన స్థలాన్ని ఎంపిక చేసి అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్.సి.డే సర్వే ద్వారా జిల్లాలో గుర్తించిన బిపి, మధు మేహం వ్యాధిగ్రస్తులకు జీవన విధానంలో చేసుకోవాల్సిన మార్పుల పై ఏ.ఎన్.ఎం , ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఎన్.సి.డి ద్వారా గుర్తించిన మధుమేహం అధిక స్థాయి ఉన్న రోగుల్లో అవసరమైన వారికి కంటి పరీక్షలు నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆరోగ్యశాఖ పరిధిలో మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరగా ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా ముందు ఉందని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 4 గంటల 7 నిమిషాల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని మరింత తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ రామగుండంలో 51వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ సంస్థ 51వ స్థాపన దినోత్సవాన్ని నవంబర్ 7న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. వేడుకలు పీటీఎస్ పరిధిలోని కాకతీయ ఆడిటోరియం లాన్స్ వద్ద జరుగనున్నాయి. ఈ కార్యక్రమానికి ఎన్టీపీసీ (ఆర్ అండ్ టీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ప్రధాన అతిథిగా హాజరవుతారు.ఉదయం 6.30 గంటలకు హెూప్/జీఎంల నివాస సముదాయం పరిసరాల్లో ప్రత్యేక చెట్ల నాటకం కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమవుతాయి. అనంతరం కాకతీయ ఆడిటోరియం వద్ద జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్, బెలూన్ విడుదల వంటి కార్యక్రమాలు జరుగుతాయి.

అదేవిధంగా విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేయనున్నారు. అధికారుల ప్రసంగాలు, ప్రధాన అతిథి ఉపన్యాసం వంటి అంశాలు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిలబెట్టనున్నాయి.నోయిడాలోని ఎన్టీపీసీ ప్రధాన కార్యాలయం నుంచి చైర్మన్ %a% మేనేజింగ్ డైరెక్టర్ ప్రసంగాన్ని లైవ్ వెబ్‌కాస్ట్ ద్వారా ప్రసారం చేయనున్నారు.కార్యక్రమ విజయవంతానికి అన్ని ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని సహకరించాలని నిర్వాహకులు కోరారు.

## కోల్ ఇండియా స్థాయిలో పోటీలలో రాణించాలి

**ఎస్వోటుజిఎం**



రామగిరి(పెద్దపల్లి జిల్లా) నవంబర్ 06 అక్షరం న్యూస్:

కోల్ ఇండియా స్థాయిలో పోటీలలో రాణించాలని రామగుండం-3 ఏరియా ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్ అన్నారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ %a% గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి హాకీ పోటీలను నిర్వహించారు. ఇట్టి పోటీలను రామగుండం-3 ఏరియా ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం ప్రతి సంవత్సరం వివిధ క్రీడా పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన సింగరేణి పేరు నిలబెట్టాలని కోరారు.

కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సీనియర్ పిఒ రాజేశం, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్ ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలి

**ఎంసీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి**




మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 6/అక్షరం న్యూస్ :-అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఎంసీపీఐ మండల కార్యదర్శి మరిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండాలో గురువారం ఆయన మాట్లాడుతూ నిరుపేదలు సంవత్సరాల తరబడి అద్దెలు చెల్లిస్తూ నివాసం ఉంటున్నారని తెలిపారు. అలాంటివారికి ఇందిరమ్మ ఇల్లు రాక ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఇందిరమ్మ పథకం కోసం తొలుత గ్రామసభల్లో లబ్ధిదారులను ఎంపిక చేశారని, అయితే వారిని పక్కన పెట్టి ఇందిరమ్మ కమిటీ సూచించిన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు ఆరోపించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు దక్కలేదని తెలిపారు. అర్హులను పక్కన పెట్టి ఇందిరమ్మ కమిటీల సభ్యులకు అనుకూలంగా ఉన్న వారిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ కమిటీలను రద్దు చేసి, గ్రామసభల్లో తీర్మానం ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యుడు జాటోత్ బిచ్యానాయక్, బానోత్ సుగుణ, బుర్ర శ్రీదేవి, వాంకుడోత్ లక్ష్మి, దరంసోత్ సునీత, దరంసోత్ మున్ని, బానోత్ సుధాకర్, గుగులోత్ చక్రి, బానోత్ శంకర్, వాంకుడోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు మెరుగైన విద్యా బోధన అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- విద్యా ప్రమాణాల పెంపుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్-06 అక్షరం న్యూస్

పిల్లలకు మెరుగైన విద్యా బోధన అందించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా ప్రమాణాల పెంపు పై 22 పాఠశాలల హెడ్ మాస్టర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి జిల్లాలో అత్యుత్తమంగా పనిచేస్తున్న 22 పాఠశాలలను ఎంపిక చేసి అభినందిస్తున్నామని అన్నారు. పాఠశాలలో మంచి విద్య బోధన కొనసాగించాలని, తోటి టీచర్లను కూడా ప్రోత్సహిస్తూ మిగిలిన ప్రభుత్వ పాఠశాలలో కూడా మంచి ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. మచ్చుపేట పాఠశాల ఊరికి కొంత దూరంగా ఉందని ఆటో ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయురాలు కోరగా ప్రతిపాదనలు పంపాలని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో బాగా పని చేసే పాఠశాలలో ఏ.ఎక్స్.ఎల్ ల్యాబ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో పాఠశాలల హెడ్ మాస్టర్ లు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పనులపై అధికారుల సమీక్ష

పెద్దపల్లి టౌన్ నవంబర్ 06 అక్షరం న్యూస్

రోడ్డు భద్రతా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పనులపై అధికారులు సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ అయ్యప్ప టెంపుల్ వద్ద రోడ్ డెవలప్మెంట్ పనులను మున్సిపల్ ఆర్టీసీ మరియు ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కలిసి బస్టాండ్ స్థలంను పరిశీలించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మరియు మరియు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డీసీపీ అధ్యక్షతన గత నెల 30వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ మరియు అయ్యప్ప టెంపుల్ వద్ద ఆర్టీసీ బస్సులు ఫ్రీ లెఫ్ట్ వెళ్లే విధంగా అదే విధంగా కార్లు మోటార్ సైకిల్ వాహనదారులు ఎలాంటి ప్రమాదాల బారిన పడకుండా వెళ్లే విధంగా రోడ్ వెడల్పు చేయుటకు అధికారులతో స్థల పరిశీలన చేయడం జరిగిందని అన్నారు త్వరలోనే ఆర్టీసీ ఉన్నత అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో



మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్ కిరణ్, గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం, పెద్దపల్లి స్టేషన్ మాస్టర్ కె ఆర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ఎలక్ట్రికల్ ఏఈ జగదీష్ మరియు లైన్మెన్లు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పర్యటిస్తున్న మక్కాన్సింగ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సోమాజిగూడ డివిజన్‌లోని శాలివాహననగర్‌లో జరిగిన భారీ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మన్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ %-%"జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి. ఇంకా మూడు రోజులు మాత్రమే మిగిలాయి, మన గెలుపు ఖాయం. కానీ పెద్ద మెజారిటీతో గెలిచి మన ఐక్యతను చాటుదాం," అని బూత్ స్థాయి నాయకులకు



పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ %-%"జూబ్లీహిల్స్ అభివృద్ధి, హైదరాబాద్ పురోగతికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది. నవీన్ యాదవ్ విజయం ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధికి నాంది పలుకుతుంది," అన్నారు. మంత్రి లక్ష్మన్ కుమార్ మాట్లాడుతూ %-%"ప్రజల విశ్వాసం కాంగ్రెస్‌పై కొనసాగుతోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ వేగంగా అభివృద్ధి దిశగా సాగుతోంది," అన్నారు. సభ అనంతరం రాజ్ ఠాకూర్ బూత్ వారీగా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, చివరి రోజుల ప్రచార వ్యూహంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 06 అక్షరం న్యూస్

రామగిరి మండలం రత్నపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ మీడియా ఇంచార్జి మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, క్లబ్ కోశాధికారి కొప్పుల శ్రీపాద రావు, డైరెక్టర్ మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి ల సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, రేకుర్తి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ మరియు టెక్నీషియన్ ప్రభాకర్ ల ఆధ్వర్యంలో 55 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో ఆపరేషన్ అవసరమైనవారిని గుర్తించి వారికి ఉచిత బస్ సౌకర్యం కల్పించి కరీంనగర్ లోని రేకుర్తి ఆసుపత్రికి తరలించడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు దాదాపు 500 మందికి ఉచిత కంటి ఆపరేషన్ లను అన్ని వైద్య సౌకర్యాలు ఉచితంగా కల్పించి చేయించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో రామగిరి మండలంలోని అన్ని గ్రామాలలో ఇలాంటి కంటి వైద్య శిబిరాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కంటి ఆపరేషన్ల ద్వారా దృష్టి సమస్యలు తగ్గిపోవడమే కాకుండా, కంటి చూపు కోల్పోయే ప్రమాదం కూడా తగ్గుతుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జీవన ప్రమాణాన్ని మెరుగుపరుస్తుంది. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి, ఉపాధ్యక్షులు కళాదర్ రెడ్డి, ఎల్‌సీఎఫ్ కోఆర్డినేటర్ మోలుమురు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి, క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ అణు ప్రదర్శనలో ఎన్ టి పి సి తొలి అడుగు



కాలుష్య రహిత విద్యుత్ ఉత్పాదన కోసం ఎన్ టి పి సి ప్రయత్నాలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారతదేశంలో అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థ అయిన ఎన్‌టీపీసీ లిమిటెడ్ (జాతీయ ఉష్ణ విద్యుత్ సంస్థ), ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో జరుగుతున్న ప్రపంచ అణు ప్రదర్శన %-% 2025లో తొలిసారిగా పాల్గొంది. ఈ అడుగు సంస్థ క్లీన్ ఎనర్జీ (శుభ్రమైన ఇంధన) ప్రయాణంలో ఒక ప్రధాన మైలురాయిగా నిలిచింది. భారతదేశం 2070 నాటికి ఎలాంటి కార్బన్ ఉద్గారాలు సాధించాలనే సంకల్పానికి అనుగుణంగా, ఎన్‌టీపీసీ అణుశక్తి రంగంలో అడుగుపెట్టాలని నిర్ణయించింది. సంస్థ తన భవిష్యత్తు ఇంధన ప్రణాళికలో అణుశక్తిని భాగంగా చేసుకుంటూ, సురక్షితమైన మరియు స్థిరమైన ద్యుత్ ఉత్పత్తికి దారితీస్తోంది. అణుశక్తి దిశగా వ్యూహాత్మక ప్రణాళికఈ ప్రదర్శనలో ఎన్‌టీపీసీ తరఫున ప్రధాన ప్రధాన అభ్యంతర అధికారి ఏ.పీ. సమల్, ఉప మేనేజర్ సుమిత్ దశ్మాన్ పాల్గొన్నారు. వారు సంస్థ అణు విద్యుత్ ఉత్పత్తి రంగంలో ప్రవేశించేందుకు రూపొందించిన వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను వివరించారు. ఎన్‌టీపీసీ అణుశక్తి అభివృద్ధి కోసం తన సాంకేతిక సామర్థ్యాలను, భవిష్యత్తు ప్రణాళికలను ప్రదర్శించింది. ప్రపంచ నాయకుల సందర్శనభారత పరిశ్రమల సమాఖ్య ఏర్పాటు చేసిన భారత పావిలియన్‌లోని ఎన్‌టీపీసీ ప్రదర్శన స్టాల్‌ను అంతర్జాతీయ అణు శక్తి సంస్థ (ఐఏఈఏ) డైరెక్టర్ జనరల్ రాఫెల్ మరియానో గ్రాస్సీ, ప్రపంచ అణు శక్తి సంఘం డైరెక్టర్ జనరల్ డాక్టర్ సామ బిల్బావో వై లియోన్ తదితర ప్రముఖులు సందర్శించారు. భారతదేశం అణుశక్తి అభివృద్ధికి తీసుకుంటున్న ముందడుగులను వారు ప్రశంసించారు. స్థిరమైన ఇంధనానికి నిబద్ధతఈ ప్రదర్శనలో పాల్గొనడం ద్వారా ఎన్‌టీపీసీ తన పర్యావరణ హిత ఇంధన ఉత్పత్తి పట్ల ఉన్న కట్టుబాటును మరోసారి స్పష్టం చేసింది. అణుశక్తి రంగంలో ప్రవేశించడం ద్వారా, సంస్థ తన ఉష్ణ విద్యుత్, జలవిద్యుత్, సౌర, గాలి విద్యుత్ ప్రాజెక్టులతో పాటు తక్కువ కార్బన్ ఉద్గారాలతో కూడిన ఇంధన మిశ్రమాన్ని సాధించాలనే లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తోంది. ఎన్‌టీపీసీ %-% దేశానికి శక్తి ఆధారఎన్‌టీపీసీ ప్రస్తుతం 84 గిగావాట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. దేశవ్యాప్తంగా థర్మల్, జలవిద్యుత్, సౌర, వాయు విద్యుత్ ప్రాజెక్టులను నిర్వహిస్తున్న ఈ సంస్థ, పర్యావరణ అనుకూల, స్థిరమైన విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారిస్తోంది.

## ఓదెల కోలానూరు రైల్వే గేట్లపై రోడ్డు బ్రిడ్జి నిర్మించాలని వినతిపత్రం



అడిషనల్ రైల్వే మేనేజర్‌కి అనుమాస శ్రీనివాస్ జీన్స్ వినతి పత్రం సమర్పణ

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం రైల్వే స్టేషన్ సమస్యలే కాకుండా ఓదెల, కోలానూరు ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న రాక పోకల సమస్యను పరిష్కరించేం దుకు స్థానిక నాయకుడు అనుమాస శ్రీనివాస్ జీన్స్ ముందడుగు వేశారు. రైల్వే విభాగం అదనపు మేనేజర్‌కి (అడిషనల్ రైల్వే మేనేజర్) వినతి పత్రం సమర్పించి, ఎల్‌సి గేట్ నంబర్ 34 (కోలానూరు) మరియు ఎల్‌సి గేట్ నంబర్ 31 (ఓదెల) వద్ద రోడ్డు అండ్ బ్రిడ్జి (ఆర్‌ఓబి) నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రజలకు తీవ్ర ఇబ్బందులుఈ రెండు రైల్వే గేట్ల వద్ద ప్రతి రోజు వందలాది ప్రజలు రాకపోకలు చేస్తున్నారు. రైళ్ల రాకపోకల కారణంగా గేట్లు మూసివేయబడటంతో, ప్రజలు కనీసం 40 నిమిషాల నుంచి ఒక గంట వరకు వేచి ఉండాల్సి వస్తోంది. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు, అలాగే బస్సులు, సరుకు రవాణా వాహనాలు, అంబులెన్స్‌లు వంటి అత్యవసర వాహనాలు కూడా ఇబ్బందులు పడుతున్నాయని శ్రీనివాస్ జీన్స్ వినతిపత్రంలో పేర్కొన్నారు. 300 గ్రామాలకు పైగా కనెక్టివిటీకోలానూరు, ఓదెల రైల్వే గేట్ల ద్వారా దాదాపు 300 గ్రామాలకు పైగా కనెక్టివిటీ ఉంది. ఈ గేట్లు మూసివేయబడినప్పుడు గ్రామాల మధ్య రవాణా పూర్తిగా ఆగిపోతుందని, దీనివల్ల విద్యార్థులు, రైతులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. సభ్యుల దృష్టికి తీసుకెళ్లిన నాయకుడుఈ సమస్యను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గౌరవ గడ్డం వంశీకృష్ణ దృష్టికి కూడా శ్రీనివాస్ జీన్స్ తీసుకెళ్లారు. గౌరవ ఎంపీ ఈ అంశంపై స్పందించి, రైల్వే అధికారులతో చర్చలు జరిపి, ఈ రెండు గేట్ల వద్ద రోడ్డు అండ్ బ్రిడ్జిలు (ఆర్‌ఓబి) నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని సూచించినట్లు సమాచారం. ప్రజల ఆకాంక్షస్థానిక ప్రజలు ఈ రెండు గేట్లపై వంతెనలు నిర్మిస్తే రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, ప్రమాదాలు తగ్గుతాయని, విద్యార్థులు మరియు రైతులు సురక్షితంగా ప్రయాణించగలరని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనుల నిర్మాణంలో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మాణ జరగాలి
- నిరుపేద లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించాలి
- లబ్ధిదారులకు ఆసక్తి లేని పక్షంలో ఇండ్లు రద్దు చేయాలి
- మంథని నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్-06 అక్షరం న్యూస్

ఇందిరమ్మ ఇండ్ల పనుల నిర్మాణంలో వేగం పెంచాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంథని నియోజకవర్గంలో మంథని ముత్తారం రామగిరి కమాన్పూర్ మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మన జిల్లాలో ఉన్న 4 మండలాల పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పురోగతి ఆశించిన స్థాయిలో లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన 45 రోజులలో నిర్మాణ పనులు ప్రారంభించిన పక్షంలో సదరు ఇండ్లను రద్దు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆసక్తి చూపని లబ్ధిదారుల నుంచి ఆ ఇండ్లు రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% మార్కింగ్ చేసి లబ్ధిదారులంతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకునేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. లబ్ధిదారులకు పెట్టుబడి సమస్య ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించాలని, ఇండ్లు నిర్మించుకోవడంలో అలసత్వం వహిస్తే మంజూరు చేసిన ఇండ్లు రద్దు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్,డి.పి.ఓ. వీర బుచ్చయ్య, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీత రామ సేవా సమితి సభ్యుల ఔదార్యం

పేదరికంలో ఉన్న మహిళకు తమవంతుగా రెండు నెలల సరుకుల పంపిణీ



జ్యోతి నగర్ ఎంపీటీసీ నవంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎన్టిపిసికి చెందిన శ్రీ సీతారామ సేవా సమితి మహిళలు మరోసారి పెద్ద మనసు చాటుకున్నారు. రామగుండం పట్టణంకు చెందిన బదాతత్ సరస్వతీ అనే ఒంటరి మహిళకు గురువారం చేయూత అందించారు. కాగా, సరస్వతి భర్త సోహానా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నెల రోజుల కార్యం ఏలా చేయాలన్న దిగాలుతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆమె పరిస్థితి తెలుసుకొని గురువారం రెండు నెలల నిత్యవసర సరుకులు అందజేశారు. ఆమె కన్నీళ్లను తుడిచి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ కడదాకా ఉంటాడనుకున్న భర్త ఆమెను దిక్కులేనిదాన్ని చేసి వెళ్లడం విచారకరమని సానుభూతి తెలిపారు. తమ సంస్థ సభ్యులు నెలనెలా రూ. వంద విరాళాలుగా అందజేసిన వాటిలో కొంత ఆమెకు ఆసరాగా ఉంటుందని సాయం చేసినట్లు తెలిపారు. ఇంటి దిక్కును కోల్పోయి తినడానికి తిండి లేక కట్టుకునేందుకు బట్టలు లేక కష్టాల కడలిలో కుమారుడితో నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ ఒంటరి మహిళకు దాతలు ముందుకు వచ్చి తోచిన సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. తమ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కంది సుజాత, కట్కూరి శాంతి, కొండు రమాదేవిభాగ్యలక్ష్మీ, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా, ఆపదలో ఉన్న అభాగ్యురాలికి తామున్నామంటూ చేయూత అందించిన సేవా సమితి సభ్యులను పలువురు అభినందించారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 6/అక్షరం న్యూస్ :- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు సైబర్, 100 సందర్భంగా కేసముద్రం స్టేషన్ పరిధిలోని కల్వల మోడల్ స్కూల్లో ఇంటర్ విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి పార్ట్ టైం జాబ్ మోసము, నకిలీ ట్రేడింగ్ ప్లాట్ఫాం మోసములు మరియు ఇతర ఆన్లైన్లో జరుగు మోసములు, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ మీద అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐ పీ . సత్యనారాయణ, స్థానిక ఎస్సై నాకు క్రాంతి కిరణ్, రెండవ ఎస్సై నరేష్ ఇనుగుర్తి ఎస్సై కరుణాకర్, బ్లూ కోర్ట్ సిబ్బంది రజిత, రాజేందర్, రాంజీ,మరియు ఉపాధ్యాయులు రమేష్ సోమయ్య నరసయ్య కృష్ణ నాయక్, స్కూల్ విద్యార్థిని , విద్యార్థులు, అధ్యాపక బృందం, పాల్గొన్నారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు




మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 6/అక్షరం న్యూస్ :-

నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ట్రస్మా ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.మండల కేంద్రంలోని సెయింట్ జాన్ హైస్కూల్లో గురువారం మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా ఎంఈఓ కాలేరు యాదగిరి పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో ఈనెల 8, 9 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ట్రస్మా జోన్ అధ్యక్షులు జోగుడాంగయ్య, ట్రస్మా బాద్యులు గంజి వీరేందర్ రెడ్డి, చిన్నాల కట్టయ్య, శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థుల.వార్షిక పరీక్ష ఫీజులు బండి సంజయ్ చెల్లింపు పై హర్షం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-06(అక్షరం న్యూస్)

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోకి వచ్చే కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, సిద్దిపేట, హనుమకొండ జిల్లాలలోని ఆయా ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు తాను స్వయంగా ఫీజు చెల్లించనున్నట్టుగా కేంద్ర మంత్రి, స్థానిక ఎంపీ బండి సంజయ్ ప్రకటన పై ముస్తాబాద్ మండల మాజీ బీజేపీ ప్రధాన కార్యదర్శి బాధ నరేష్ హర్షము వ్యక్తం చేశారు గతంలో కూడా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 20వేల సైకిల్ పంపిణీ ని బండి సంజయ్ కుమార్ చేసారన్నారు, , కష్టం విలువ తెలిసిన వ్యక్తి గా. సామాన్య కార్యకర్త స్థాయి నుండి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వరకు ఎదిగిన వీరు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో ఎక్కువ మంది దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారే. చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు కూలి వంటి చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లల ఫీజులు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలుసుకున్న బండి సంజయ్, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఫీజును తానే చెల్లించాలని నిర్ణయించుకున్నారన్నారు. ఈ మొత్తాన్ని తన వేతనం నుంచి చెల్లించాలని బండి సంజయ్ నిర్ణయించడం హర్షనియమన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థి విద్యార్థుల పక్షాన బండి సంజయ్ కుమార్ కు ముస్తాబాద్ మండల తరఫున నుంచి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# బహుజనులపోరు ప్రభుత్వ పాలకులపై కాదు

- కేవలం బిసిల జీవన మనుగడకోసమే..
- 42శాతం రిజర్వేషన్లు సాధించేదాకా పోరాటం ఆగదు..
- బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష ఉద్ఘాటన..



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్06: అక్షరం న్యూస్‌బీ

రాజకీయాల్లో బహుజనులకు 42శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతామని బిసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ దాసరి ఉష స్పష్టం చేశారు. 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ గురువారం మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం ఎదుట బీసీ మౌనదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ, బీసీలందరూ తమ శక్తిని చాటే సమయం వచ్చిందని, ఐక్యతను చాటి ఢిల్లీ వరకు రిజర్వేషన్ల నినాదాన్ని బలంగా వినిపించాలని పిలుపునిచ్చారు. 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రాజకీయ ఒత్తిడి పెంచాల్సిన ప్రాముఖ్యతను ఉష ఉద్ఘాటించారు. బిసిల హక్కులను కాలరాసేందుకు, ఎన్నికల టిక్కెట్లు లేదా చిన్న ప్రయోజనాల పేరిట ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని కొందరు ప్రయతినిస్తున్నారని విమర్శించారు. ఇది ప్రభుత్వాలపై ఉద్యమం కాదని, బహుజనుల జీవన మనుగడ కోసం ఆరాటమని స్పష్టం చేశారు. జిల్లాలో ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో భాగంగా అన్ని వర్గాలతో కలిపి కమిటీని నియమించినట్లు ఆమె తెలిపారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా నల్లవెల్లి శంకర్, జిల్లా మహిళా కన్వీనరుగా సిరవేన స్వప్న, జిల్లా కన్వీనర్లుగా సలేంద్ర కొమరయ్య యాదవ్, బోల్లం భూమేష్, గుడ్ల సమ్మయ్య, మీడియా ఇన్చార్జిగా అబ్దుల్ మాలిక్ నియమితులయ్యారు. మౌనదీక్షలో వివిధ సంఘాల నాయకులు నల్లవెల్లి శంకర్, శిలారపు పర్వతాలు యాదవ్, సలేంద్ర కొమురయ్య, సిలవేరు స్వప్న, మంద భాస్కర్ యాదవ్, శివంగారి సతీష్, కావేటి రాజగోపాల్, బొంకూరి సురేందర్ సన్నీ, ఆక్కపాక తిరుపతి, కంకటి శ్రీనివాస్, భూమేష్, మిట్టపల్లి శ్రీనివాస్, పోసాని శ్రీనివాస్, జ్యోతి, బిజెపి నేత సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూములు సాగు చేసుకుంటున్న రైతుల ముఖ్య సమావేశం.




మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 6/అక్షరం న్యూస్:

బెరువాడ గ్రామంలో భూములు సాగు చేసుకుంటున్న రైతుల సమావేశం జరిగింది.ౕఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ గత 80 సంవత్సరాల కాలం నుండి రైతులు భూములు సాగు చేసుకుంటున్నారని వీరందరికీ పట్టాలు రావడం జరిగిందని కానీ గత ప్రభుత్వము తీసుకువచ్చిన ధరణి తో వారికి ఉండబడిన పట్టాలను 2019 సంవత్సరం నుండి 142 సర్వే నెంబర్ గల రైతుల భూములను అడవిభూమిగా వస్తుందని అదేవిధంగా 143 నుండి 179 వరకు గల సర్వేనెంబర్ భూములను అసైన్డ్ భూమిగా వస్తున్నాయని మాకు వచ్చిన పట్టాలను ఈ విధంగా ధరణి ద్వారా రావడంతో మేము అట్టి భూములను కుటుంబంలో ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా అమ్ముకోవాలన్నా లేదా అట్టి భూములను కొనాలన్నా లేకుండా పోయే పరిస్థితి వచ్చిందని వారు వాపోయారని ఆయన తెలియజేశారు.ౕ సుమారు 1260 ఎకరాల భూమిని అక్కడ రైతులు సాగు చేసుకుంటున్నారని అట్టి పట్టాలను తిరిగి పునరుద్ధరణ చేయవలసి ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడానికి పోరాటాలకు సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ౕ గ్రామాల వారిగా రైతులందరూ పోరాటాలకు కదిలి రావాల్సిందిగా ఆయన కోరారు.ౕ అనంతరం కమిటీ వేయడం జరిగిందని ఇట్టి కమిటీకి కన్వీనర్ గా గుగులోతు లోక్యాను ఎన్నుకోవడం జరిగింది.ౕ ఇందులో పాల్గొన్నవారు తాజా మాజీ ఎంపీటీసీ బోడ రాజేందర్,ౕ మాజీ ఎంపీటీసీ ఈసం లక్ష్మీనారాయణ,ౕ కొండబోయిన రామ్మూర్తి,ౕ గుగులోతు లింగన్న,ౕ తుప్పతి కుమారస్వామి,ౕ లింగాల నరేష్,ౕ వాంకుడోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.ౕ

# సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోండి

**- మంథని సీఐ బి రాజు**



రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 06 అక్షరం న్యూస్:

యువత సైబన్ నేరాలపై అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రాజు అన్నారు.గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ రామగిరి పోలీస్ స్టేషన్ పరిధి పన్నూరు గ్రామంలోని సింగరేణి వీటీసీ సెంటర్ నందు సైబర్ జగ్రూక్త దివాస్ ను పురస్కరించుకొని విటిసి ట్రైనీ అభ్యర్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతు న్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతు న్నారని వి టి సి విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్సై తాటావేనా శ్రీనివాస్,ఎంవీటీసీ మేనేజర్ సుజిత్ కుమార్, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ అనంతుల శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్స్ నాగేల్లి సాంబయ్య మార్త వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అవగాహన గోదావరిఖని పోలీస్ ఆధ్వర్యంలో “సైబర్ జాగ్రుతి దివస్”



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని పోలీస్ ఆధ్వర్యంలో “సైబర్ జాగ్రుతి దివస్” కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సైబర్ నేరాల పెరుగుతున్న ప్రబలతను దృష్టిలో ఉంచుకుని ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఇటీవలి కాలంలో ఎక్కువగా నమోదవుతున్న సైబర్ మోసాలలో వ్యాపార పెట్టుబడి మోసాలు, షేరు మార్కెట్, ప్రారంభ షేర్ విక్రయాలు (ఐపీవో) స్కామ్‌లు, క్రిప్టో కరెన్సీ, బిట్‌కాయిన్ మోసాలు, మల్టీ లెవెల్ మార్కెటింగ్ (శృంఖల పద్ధతి) మోసాలు వంటి నేరాలు అధికంగా చోటుచేసుకుంటున్నాయని పోలీసులు తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా గోదావరిఖని ఏసీపీ రమేష్ ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ౹ప్రజలు ఇటీవల “డిజిటల్ అరెస్టు” పేరిట జరుగుతున్న సైబర్ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. అసలు “డిజిటల్ అరెస్టు” అనే వ్యవహారం పోలీస్ శాఖలో లేదని ఆయన స్పష్టం చేశారు. అలాంటి కాల్స్ వచ్చినప్పుడు వాటికి భయపడకుండా, వెంటనే అప్రమత్తంగా ఉండి సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.అలాగే మల్టీ లెవెల్ మార్కెటింగ్, బిట్‌కాయిన్, క్రిప్టో కరెన్సీ, వ్యాపార పెట్టుబడి మోసాలు, షేరు మార్కెట్ స్కామ్‌ల నుంచి ప్రజలు ఎలా మోసపోతున్నారో వివరించారు. ఈ మోసాల బారిన పడకుండా ఉండేందుకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్కు కాల్ చేయడం లేదా %షష.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మొబైల్ ఫోన్ వాడకం పెరగడంతో సైబర్ మోసాలు కూడా అధికమవుతున్నాయని, ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని, ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్థులకు కూడా ఈ అవగాహనను పంచాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీఐ ఇంద్రసేన రెడ్డి, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, కళాశాల యాజమాన్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా కల్చరల్ పోటీలకు ఎంపికైన ఆర్జీ 2 కళాకారులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఈనెల 4.5 తేదీలలో సింగరేణి కంపెనీ స్థాయి సంస్కృతిక పోటీలు మందమర్రి లోని సి ఈ ఆర్ క్లబ్లో రెండు రోజులు ఘనంగా జరిగినాయి ఈ యొక్క పోటీలలోమన రామగుండం ఆర్జీ 12 కళాకారులు పాల్గొని కోల్ ఇండియా కల్చరల్ పోటీలకు ఎంపికైనారు.లైట్ సాంగ్ విభాగంలో శ్రీమతి ధార సుశీల గిటార్ విభాగంలో దుర్గా కోటే మౌత్ ఆర్గాన్ విభాగంలో అదిల్ మహమ్మద్ ఖవ్వాలి గ్రూపు విభాగంలో సానా జలపతి పుల్యాల సతీష్ పొన్నాల శంకర్ నోవా శ్యాం కనకం రమణయ్య బంభక్ రాకేష్ బోయిని రాజారాం పులిపాక ప్రేమ్ కుమార్ ఎంపికై మందమర్రి జి.యం. రాధాకృష్ణ చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు.వీరి యొక్క ఎంపిక పట్ల ఆర్ జీ 1 జీఎం లలిత్ కుమార్ ఆర్ జి 2 జిఎం బండి వెంకటయ్య సింగరేణి అధికారులు స్పోర్ట్స్ సూపర్వైజర్లు రమేష్ నరేందర్ రెడ్డి గార్లు సింగరేణి ఉద్యోగులు కళాకారులకు శుభాకాంక్షలు తెలియజేసినారు.

కోలిండియా కల్చరల్ పోటీలలో బహుమతులు సాధించి సింగరేణి సంస్థకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అభినందనలు తెలిపినారు .

# వరి కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర- పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సయ్య



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-06(అక్షరం న్యూస్)

రైతులు తమ పంటను నేరుగా ప్రభుత్వానికి విక్రయించి మద్దతు ధరను పొందాలనే సంకల్పంతో ప్రభుత్వం గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని వట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సయ్య పేర్కొన్నారుగురువారం ముస్తాబాద్ మండలంలోని నామపూర్, చీకోడ్, మద్దికుంట, మోహిని కుంట వెంకట్రావు పల్లి గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెనువెంటనే ధాన్యం కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని వెంటనే తరలించాలని కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు,. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం తరలింపు కు లారీల సమస్య ఉందని తెలియజేయడం తో సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి వెనువెంటనే లారీలను పంపించాలని ఆదేశించారు. ఈ సందర్శన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కదిరే సత్యము గౌడ్ మామిళ్ళ శ్రీకాంత్, కొనుగోలు సెంటర్ నిర్వాహకులు హమాలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## తాత్కాలికంగా గుంతలు పూడ్చిపిచ్చిన క్వారీ యాజమాన్య రామస్వామి



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 6/అక్షరం న్యూస్ :

కాట్రపల్లి గ్రామంలో అర్పణ పల్లి నుండి కాట్రపల్లికి రోడ్డు మార్గం గత వర్షాల వల్ల పూర్తిగా గుంతల మయం అయిపోయింది. దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడడం రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించడం జరిగింది. తాత్కాలికంగా గుంటలు పూడ్చడానికి స్థానిక క్వారీ యాజమాన్య, రామస్వామి సహకారంతో గుంటలు పూడ్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవీణ్ సారు, కారోబార్ బాల్య, జల్లె మహేష్, వంశీ, ప్రశాంత్, గుండెపాక మాణిక్యం, మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## కలెక్టర్ గారు మా గోస పట్టించుకోండి

**స్మశాన వాటికకు వెళ్లే దారి లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు.**




కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 06/అక్షరం న్యూస్: జమ్మికుంట మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన వావిలాల గ్రామంలో స్మశాన వాటికి వెళ్దామంటే దారి లేక గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పూర్తి వివరాలకు వెళ్తే వావిలాల గ్రామంలోని పెద్ద చెరువు మత్తడి దాటితేనే స్మశాల వాటిక వస్తుంది. గ్రామంలో ఎవరైనా చనిపోతే వర్షాకాలం వచ్చిందంటే చెరువు మత్తడి పొంగి ప్రజలు ఎవరు దాటలేని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. గురువారం రోజున గ్రామంలో చనిపోయిన మృతదేహాన్ని తీసుకొని వెళుంటే చెరువు మత్తడిలో ఒకరు పడి కొట్టుకు పోయారు. వెంటనే అక్కడున్న బంధువులు గమనించి కాపాడారు. వర్షాకాలం వచ్చిందంటే గ్రామ ప్రజలకు స్మశానానికి వెళ్లాలన్నా పంటపొలాల వెళ్లాలన్న ఇబ్బందులు ఎదుర్కోవాల్సి

వస్తుందని గ్రామస్తులు తెలిపారు. వావిలాల గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యనుఇప్పటికైనా జిల్లా కలెక్టర్ , జిల్లా పంచాయతీ అధికారి స్పందించి తక్షణమే పెద్ద చెరువు మత్తడిపైన కల్వర్టు నిర్మాణం చేపట్టాలని గ్రామ యువకుడు పిట్టల వార్ కిషన్ అధికారులను వేడుకున్నాడు.

## ఘనంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ**



కరీంనగర్/హుజురాబాద్/నవంబర్ 06/అక్షరం న్యూస్:

శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదిన వేడుకలను హుజురాబాద్ లో ఘనంగా నిర్వహించారు. గురువారం శ్రీ చైతన్య ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ కాకతీయ పాఠశాలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం సందీప్ కుమార్ మాట్లాడుతూ... ఝాన్సీ లక్ష్మీబాయి శ్రీ చైతన్య విద్యాసంస్థలను స్థాపించి ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యను అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ పాఠశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. విద్యతోపాటు ఝాన్సీ లక్ష్మీబాయి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మల్లెంపాటి శ్రీధర్, మల్లెంపాటి శ్రీవిద్య, ఏజీఎం మధుసూదన్ రెడ్డి, కోఆర్డినేటర్ రాంబాబు, డీన్ శ్రీనివాస్, రజిత, స్రవంతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 12న జరిగే మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

- అన్ని ప్రభుత్వ శాఖలు సహకరించి విజయవంతంకోసం విస్తృత ప్రచారం కల్పించండి
- జాబ్ మేళా ప్రారంభోత్సవానికి హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- జాబ్ మేళా సన్నాహక సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే :కూనంనేని సాంబశివరావు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 06 /అక్షరం న్యూస్ : సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో ఈనెల 12న కొత్తగూడెం క్లబ్ లో జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరు కానున్నారని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం స్థానిక కొత్తగూడెం క్లబ్ లో జాబ్ మేళా సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ సంస్థ సౌజన్యంతో కొత్తగూడెం కేంద్రంగా జరిగే ఈ జాబ్ మేళాకు 50కి పైగా కంపెనీలు హాజరవుతున్నాయని అన్నారు. జిల్లా నలు మూలల నుండి 10వేల మందికి పైగా హాజరయ్యేలా జిల్లాలో ఉన్న అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని సూచించారు. మూడు వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న జాబ్ మేళా నిరుద్యోగల పాలిట వరంగా మారుతుందని, ఆర్థికంగా స్థిరపడేందుకు అవకాశం ఉంటుందన్నారు. 10వ తరగతి పాస్ అయిన వారి నుండి మొదలుకుని, ఐటిఐ, డిప్లొమా, ఫార్మసీ, ఎంబిఏ, ఎంసిఏ, గ్రాడ్యుయేషన్, పోస్టుగ్రాడ్యుయేట్, బిఇ, బిటెక్, ఎంటెక్, తదితర చదువులు చదివిన వారంతా ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందేందుకు హాజరుకావచ్చని పేర్కొన్నారు. కనీసం రూ.13 వేల నుండి మొదలుకుని రూ.10 లక్షల వరకు నెల ప్యాకేజీతో జీతాలు వచ్చే అవకాశం ఉందని, దిగ్గజ సాఫ్ట్వేర్, ఫార్మసీ కంపెనీలతో పాటు పలు కంపెనీలు వస్తున్నాయని , జాబ్ మేళాకు హాజరయ్యేందుకు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుందని, క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు . ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వీలుకాని వారు కూడా నేరుగా హాజరై స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకుని జాబ్ మేళాలో పాల్గొనవచ్చని, ఒక్కొక్క అభ్యర్థి కనీసం 5 కం పెనీలు నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు అయ్యే విధంగా టోకెన్ పాస్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని, ఉద్యోగానికి అభ్యర్థులు ఎంపికైన వెంటనే అక్కడికక్కడే ఆయా కంపెనీలు ఉద్యోగం కల్పిస్తున్నట్లు ఒప్పంద పత్రాలను కూడా ప్రముఖల చేతుల మీదుగా అందిస్తారని చెప్పారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ జాబ్ మేళాలో జిల్లాలోని 40 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది విస్తృత ప్రచారం నిర్వహించాలని, అధికారులు ఇందుకు సంబంధించి ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. అనంతరం జాబ్ మేళా ప్రచార పోస్టర్ను విడుదల చేశారు. తహశిల్దార్ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మురళీధర్, సింగరేణి ఏసీ-2 జీఎం కోటిరెడ్డి, ఏజిఎం (సివిల్) రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) మోహన్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తావుర్య, జాబ్ మేళా కో-ఆర్డినేటర్ చందర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డిఓ మధు, కార్పోరేషన్ కమీషనర్ సుజాత, డిఎస్పి రెహమాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, గుర్తింపు సంఘం నాయకులు వట్టికొండ మల్లిఖార్జునరావు, నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, జి వీరస్వామి, తహశిల్దార్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముస్లిం విద్యార్థులు " ఆశ "స్కాలర్ షిప్ లను సద్వినియోగం చేసుకోవాలి

**ఆశా స్కాలర్ షిప్ కు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు అర్హులు : యాకూబ్ పాషా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్ 06/ అక్షరం న్యూస్:

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారు అందిస్తున్న "ఆశ" స్కాలర్ షిప్ లను అర్హులైన ముస్లిం విధ్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ విద్యార్థులకు 75 వేలు, పీజీ విద్యార్థులకు 2,50,000, ఐఐటి విద్యార్థులకు 2లక్షలు, ఐఐఎం విద్యార్థులకు 5 లక్షలు, వైద్య విధ్యార్థులకు 4,50,000 చొప్పున, విదేశాలలో చదువుతున్న వారికి 20 లక్షలు సంవత్సరానికి అందజేయటం జరుగుతుందన్నారు. విద్యార్థులు గత సంవత్సరంలో సాధించిన పరీక్షా ఫలితాల్లో 75 శాతం మార్కులు పొంది, కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షల నుండి 6 లక్షల లోపు కలిగిన భారతీయ విద్యార్థులందరికి ఈ స్కాలర్షిప్ లు పొందటానికి అర్హులన్నారు. అర్హత, ఆసక్తి కల విద్యార్థులు ఈ నెల 15 వ తేదీ లోపు %ఉఉ.ంఎఅ-ఝుంష్ఘుంఎష్ట్రశీశ్రీఖతీంష్ట్రఱజూ.శీతీస్త్ర%/ వెబ్ సైట్ నందు తమ మార్కుల జాబితా, ఆధార్, ఫీజులు చెల్లించిన రశీదు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్ పుస్తకం ఫోటోతో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కొరకు 8520860785, 8886934260, నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

## బ్యాటరీలు, మోటర్లు అపహరించే దొంగలు అరెస్టు

**వస్తువులు స్వాధీనం**




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -06(అక్షరం న్యూస్ )


ముస్తాబాద్ మండలము లో ని పోతుగల్,చీకోడ్,మద్దికుంట , మొఱ్ఱపూర్.గ్రామ లతోపాటు ఇతర గ్రామ లశివారులలో వ్యవసాయ బావుల వద్ద కరెంట్ మోటార్లు, వాహనాల బ్యాటరీలు, అపహరించే వారిని పోలీసులు అదివారం అరెస్టు చేశారు

సిరిసిల్ల డీఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి, ముస్తాబాద్ ఎస్ఐ చిందం గణేష్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాల వెల్లడించారు.దుబ్బాక మండలాకేంద్రానికి చెందిన పర్వతం శ్రీను, బాలసంత అలియాస్ నూనె, అలియాస్,డిజే సాయికుమార్ లు వృత్తి రీత్యా పాత సామాను అమ్ముకుంటు జీవితం కొనసాగిస్తున్నారు వారి కుటుంబ పోషణ కు, జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలని, వారికీ తెలిసిన మరో ఇద్దరు ఐనా గజ్వేల్ మండలం సంగుపల్లి గ్రామానికి చెందిన బడే అనిల్, మోతె సాయిలు లకు తెలపడం తో పోయిన అక్టోబర్ నెలలో తెర్లు మద్ది శివారులో ని అర్జున్ క్రాషర్ లో 3చరవాణి లు అదే రోజుముస్తాబాద్ శివారులోని శ్రీ తిరుమల రైస్ మిల్ నందు నాలుగు కరెంట్ మోటార్లు ఎత్తుకెళ్లారని తెలిపారు అక్టోబర్ 21వ తేదీన అర్జున్ క్రాషర్ లో చొరబడి 7టిప్పర్ల బ్యాటరీలు, ఒక ట్రాక్టర్ బ్యాటరీ 2స్టోన్ కట్టలో సీజల్, 2బీ టీ లింక్ చైన్లు,ఇతర ఇనుప సమాను ఎత్తుకెళ్లారని తెలిపారు.ఎత్తుకెళ్లిన వస్తువులు అమ్మడం కోసం పార్వతం శ్రీను, బాలసంత, వారి టీవీ ఎస్ ఎక్సెల్ పై రాగ... స్థానిక ఎస్ ఐ చిందం గణేష్ తన సిబ్బంది తో బంధనకల్ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా. అనుమాన స్పదంగా కనబడడంతో వారి ఇరువురిని విచారించగా దొంగతనం కేసు వెల్లడైందని తెలిపారు వారు దొంగలించిన వస్తువులను స్వాధీన పరుచుకున్నామని, వాటి విలువ సుమారు రు 4,07000 లక్షల ఏడు వేల రూపాయలు ఉంటాయని తెలిపారు. దొంగతనం ఛేదించిన ముస్తాబాద్ ఎస్సై గణేష్ ను వారి సిబ్బంది సిహేచ్, రాజశేఖర్,టీ నరేష్,యండి కాసీం లను డీఎస్పీ అభినందించారు ఇంకో ఇద్దరు దొంగలు పరారి లో ఉన్నారని తెలిపారు

## ఎన్టిపిసి కృష్ణానగర్ ఎస్ఆర్ఎం అపార్ట్మెంట్లో లో డయల్ 100 "షీ టీం" సైబర్ మోసాలపై అవగాహన సమావేశం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ రామగుండం పరిధిలోని కృష్ణానగర్ ప్రాంతంలో ఎస్ఆర్ఎం రెసిడెన్సీ అపార్ట్మెంట్‌లో డయల్ 100 షీ టీం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, సైబర్ మోసాల ప్రమాదాలు మరియు వాటి నివారణ మార్గాలపై విస్తృతంగా మాట్లాడారు.ఏసీపీ రమేష్ మాట్లాడుతూ ి "ప్రస్తుత కాలంలో ఎక్కువగా ప్రజలు క్రిప్టో కరెన్సీ మోసాలు, బిట్‌కాయిన్ వ్యాపారం, మల్టీ లెవెల్ మార్కెటింగ్ (చైన్ సిస్టమ్), ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, ఐపీవో, స్టాక్ ట్రేడింగ్ స్కామ్‌లు వంటి వలలో చిక్కుకుని భారీగా డబ్బులు కోల్పోతున్నారు" అని తెలిపారు.అలాగే ఇటీవల పెరుగుతున్న డిజిటల్ అరెస్టు అనే కొత్త రకం మోసం గురించి వివరించారు. "పోలీసులు ఎప్పుడూ డిజిటల్‌గా ఎవరినీ అరెస్టు చేయరు. అలాంటి కాల్స్ వస్తే వెంటనే డయల్ 100 లేదా టోల్ ఫ్రీ నంబర్ 1930 కు కాల్ చేసి సమాచారమివ్వాలి" అని ప్రజలను అప్రమత్తం చేశారు.



ఏసీపీ రమేష్ మాట్లాడుతూ, "స్మార్ట్‌ఫోన్లు, యాప్‌లు, సోషల్ మీడియా వాడకం పెరిగిన కొద్దీ సైబర్ మోసాలు కూడా పెరుగుతున్నాయి. అజ్ఞాత లింకులు క్లిక్ చేయడం, తెలియని వ్యక్తులకు బ్యాంక్ వివరాలు లేదా ఓటీపీ ఇవ్వడం, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, టెలిగ్రామ్ వంటి యాప్‌ల ద్వారా వస్తున్న పెట్టుబడి ఆఫర్లను నమ్మడం ప్రమాదకరం" అని హెచ్చరించారు.అలాగే మహిళల భద్రతకు షీ టీమ్స్ చేస్తున్న సేవలను కూడా వివరించారు. "మహిళలు, యువతులు ఎప్పుడైనా వేధింపులకు గురైనప్పుడు లేదా మోసాలకు గురైనప్పుడు వెంటనే డయల్ 100 లేదా దగ్గరలోని పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి. భయపడకుండా ఫిర్యాదు చేయడం ద్వారానే సురక్షిత సమాజం సాధ్యమవుతుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ అపార్ట్మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు. , సైబర్ క్రైమ్ విభాగం పోలీసులు, ఎస్ఆర్ఎం రెసిడెన్సీ నివాసితులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి పోలీస్ స్టేషన్ లో, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై ఉదయ్ కిరణ్ కలిసి రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వారు మంచి ప్రవర్తనను పాటిస్తూ ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడకూడదని సూచించడంతో పాటు, మరోసారి ఎలాంటి నేర కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించి, చట్టపరంగా సజ్జనంగా జీవించాలనీ, సూచించారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశం మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు.

## నిరుపేద కుటుంబ అమ్మాయి పెళ్లికి అండగా నిలిచిన ముస్తాబాద్ పోచమ్మ యూత్



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-06(అక్షరం న్యూస్)

ఆడబిడ్డల పెళ్లి చేసేందుకు ఆర్థిక స్తోమతలేక ఆందోళన చెందుతున్న నిరుపేద కుటుంబాలకు ఆపన్న హస్తం అందిస్తున్నారు ముస్తాబాద్ పట్టణానికి చెందిన మైసమ్మ యూత్ సభ్యులు సామాజిక సేవా దృక్పథంతో నిరుపేద కుటుంబాల్లో ఆడబిడ్డల పెళ్లి కోసం తమ వంతు సహాయం చేస్తూ వారి తల్లి దండ్రులకు ఆర్థికంగా కొంత ఉపశమనం కలిగిస్తున్నారు.ముస్తాబాద్ మండలము గోపాలపల్లి గ్రామానికి చెందిన చింతల శ్వేత అనే అమ్మాయి వివాహానికి . ఎదునూరి భానుచందర్ సహకారంతో వారి వంతుగా ఒక పట్టు చీర దావీరెడ్డి రాజిరెడ్డి సహకారంతో వారి వంతుగా 50 కిలోల బియ్యం ను పోచమ్మ యూత్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అందచేశారు. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి ఈ అమ్మాయి వివాహానికి అండగా ఉండాలని మా పోచమ్మ యూత్ తరపున కోరారు.

## గ్రామీణ యువత క్రీడలో రాణించాలి

**ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు**




కరీంనగర్/ఇల్లందకుంట/నవంబర్ 06/అక్షరం న్యూస్:

గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించాలని ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు అన్నారు.మండలంలోని శ్రీరాముల పల్లి గ్రామంలో స్పోర్ట్స్ ఆడుకునేటువంటి గ్రామ యువకులకు వాలీబాల్,నెట్ బహుకరించిన మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు , చైర్మన్ రామారావు మాట్లాడుతూ గ్రామీణ యువత అన్ని రంగాలలో ముందు ఉండాలని క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని అన్నారు.తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం గ్రామ యువకులు రాకేష్, వరుణ్,నాగరాజు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అందత్వనివారణసంస్థ ఆధ్వర్యంలో ఉచితకంటివైద్యశిబిరం



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 6/ అక్షరంన్యూస్:జిల్లా అందత్వనివారణ సం స్థ బోధన్ బాన్సువాడ లైన్స్ క్లబ్ ఆధ్వర్యం లో ఎల్లారెడ్డిప్రభుత్వాసుపత్రిలో గురువా రం ఉచితకంటి వైద్యశిబిరాన్ని నిర్వహిం చారు ఉదయం10 గంటల నుండి మధ్యా హ్నం ఒంటిగంట వరకు కంటి వైద్య సహా యక అధికారి హరికిషన్ రావు ఆధ్వర్యం లో కంటిపరీక్షలునిర్వహించినట్లుప్రభుత్వా సుపత్రి సూపరింటెండెంట్ రవీంద్ర మోహన్ తెలిపారుఉచిత కంటి వైద్య శిబిరానికి చు ట్టుపక్కల గ్రామాల నుండి 64 మంది హాజ రు కాగా వారిని ఎల్లారెడ్డి కంటి వైద్య సహా యఅధికారిహరికిషన్ రావ్ తో పాటు జిల్లా అందత్వ నివారణ సంస్థ కు సంబంధించిన కంటి వైద్య సహాయ సంచాలకులు పరీక్ష లు నిర్వహించారుఅందులోఎనిమిది మం దికి మోతి బిందు ఉన్నట్లు నిర్ధారించారు వారికిశుక్రవారంబోధన్ లైన్స్ క్లబ్ కంటి ఆ సుపత్రికి తరలించి మోతి బిందు ఆపరేష న్లు నిర్వహిస్తారనితెలిపారు మిగతా వారికి కంటి అద్దాలను మరికొందరికి ఐ డ్రాప్స్ ను అందజేసినట్లుతెలిపారుఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబర్06:

రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన పెర్నె రాజాలు గురువారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగింది.అయన మరణ సమచారం తెలుసుకున్న జనగామ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు వారి స్వగృహానికి వెళ్లి రాజా లు మృతదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనం తరం అయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూ తిని తెలియజేశారు. పరామర్శించిన వారిలో జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎం.డి బాషు మియా, మాజీ ఎంపిటిసి పేర్నె ఉష- రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మినుముల వెంకట్ రెడ్డి, నాయకులు గొరిగే రవి,బిర్రు మధు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కడారి రవి తదితరులు ఉన్నారు

## వందేమాతరం సామూహిక గీతాలాపన



**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) నవంబర్ 06 :

మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ వందే మాతరం జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 7న (శుక్రవారం) రాష్ట్ర వ్యాప్తంగా ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరుగుతుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు,ఇందులో భాగంగానే జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉదయం 10:00 గంటలకు వందేమాతరం సామూహిక గీతాలాపన ఉంటుందని,కలెక్టరేట్ సహా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో వందే మాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించాలని,ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు,భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని విధిగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో కూడా ఆలపించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు

## గొప్ప ఐడియా దెబ్బకు కోతులు పరార్

ఓదెల పెద్దపల్లి నవంబర్ 06(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని గూడెం గ్రామంలో విపరీతమైన కోతుల బెడద ఉండడంతో చేతికి అందిన పంటను కూడా విధ్వంసం చేస్తూ నానా యాగం చేస్తూ గ్రామాల్లో కూడా ప్రజలను అనేక ఇబ్బందులు పాలు చేస్తున్న సందర్భంగా గ్రామ ప్రజలంతా ఆ గ్రామంలో ఉన్నటువంటి ప్రజా నాయకుడు అయినటువంటి సీట్ల రామ్ ముదిరాజ్ కు విన్నవించగా ఒక మంచి ఆలోచనతో కోతుల బెడదనుండి గ్రామాన్ని రక్షించాలని ఆలోచనతో ఒక ఎలుగుబంటి వేసాధరణ డ్రెస్ మనిషికి వేయించి కోతులను గ్రామం నుండి పూర్తిగా తరిమేశారు కోతులు గ్రామాన్ని వదిలి వెళ్లడంతో గ్రామస్తులంతా ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా చిట్ల రామ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇదే పద్ధతులు ప్రతి గ్రామంలో ఇలాంటి ప్రయత్నం చేస్తే కోతుల బెడద నుండి గ్రామాన్ని రక్షించుకోవచ్చని అదే విధంగా పంటలను కూడా రక్షించుకునే అవకాశం ఉన్నందున గ్రామాల్లో ఉన్నటువంటి నాయకులు యువకులు ఇలాంటి ప్రయత్నాలు చేయాలని తెలియజేశారు



## ఓదెల అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేయొద్దు




ఓదెల/పెద్దపల్లి నవంబర్ 06(అక్షరం న్యూస్)

కొంతమంది నాయకులు మల్లికార్జున స్వామిని వారానికి రెండుసార్లు నడిచే జాతర అనడం చాలా బాధాకరమని జిల్లాలోనే అతిపెద్ద పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం అని దీనికి అశేష భక్తుల ఆదరణ కలిగిన దేవస్థానం ఓదెల గ్రామ అభివృద్ధిని అడ్డుకోవద్దని ఓదెల గ్రామ యువత ఒక ప్రకటనలో కోరారు. వారానికి రెండు రోజులు నడిచే దేవాలయాన్ని చూపుతూ ఓదెల స్టేషన్ ని అభివృద్ధి చేసుకుంటున్నారు అని కొంత మంది విమర్శించడం సరి కాదన్నారు. 30 గ్రామాల ప్రజలు వచ్చే పొత్కపల్లి స్టేషన్ ఆదాయం కేవలం 30 లక్షలు మాత్రమే అని అది ఓదెల స్టేషన్ ఆదాయం లో సగం మాత్రమే అని పేర్కొన్నారు. ప్రముఖ దేవాలయాలు కూడా వారానికి ఒక రోజు, రెండు రోజులు మాత్రమే నడుస్తాయని గమనించాలన్నారు.15 సంవత్సరాల క్రితమే 6ఏ ఆలయంగా ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ ఆలయాల్లో ఒకటిగా గుర్తింపు పొందిందన్నారు. ఏ మండలం లోనైన ప్రభుత్వ కార్యాలయాలు ఆయొక్క మండల కేంద్రంలో ఉంటే ఇక్కడ మాత్రం స్థానిక నాయకుల అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యం వలన ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయన్నారు. అత్యధిక జనాభా గల ఓదెల భౌగోళికంగా మండలంలోని అన్ని గ్రామాలకు మధ్యలో ఉంటుందన్నారు.కానీ రవాణా సౌకర్యాలు లేకపోవడం వల్ల అభివృద్ధిలో వెనకబడిందన్నారు.ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ఓదెల అభివృద్ధికి అన్ని గ్రామాల ప్రజలు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ఓదెల గ్రామస్తులు మధు,శ్రీనివాస్ సురేష్ ,సతీష్ , తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **హుజూరాబాద్ ఎస్సై యూనుస్ అహ్మద్ అలీ అలీ.**
- **పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన సదస్సు.**



కరీంనగర్/హుజురాబాద్/నవంబర్ 06/అక్షరం న్యూస్:పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా 'ఉచితం' లేదా 'ఉత్తమ ఆఫర్లు' వెనుక దాగి ఉన్న మోసాన్ని గుర్తించాలని హుజురాబాద్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్సై) యూనుస్ అహ్మద్ అలీ సూచించారు. గురువారం ఉదయం పట్టణంలోని హైస్కూల్ మైదానంలో వాకర్స్‌తో నిర్వహించిన సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్సై యూనస్ అలీ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు ప్రతిరోజూ కొత్త మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు ప్రజల భద్రతకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ వ్యక్తిగత అప్రమత్తత చాలా అవసరమని తెలిపారు. లాటరీ లేదా పెద్ద మొత్తంలో డబ్బు గెలుచుకున్నారని చెప్పే నకిలీ ఆఫర్లను నమ్మవద్దని, ఇలాంటి వాటి వెనుక వ్యక్తిగత సమాచారం లేదా డబ్బు కాజేసే ఉద్దేశమే ఉంటుందన్నారు. "మేము సీబీఐ లేదా పోలీసులము మాట్లాడుతున్నాం" అని చెప్పే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల డీపీ పెట్టుకుని వచ్చే కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.మీ కుమారుడు నేరం చేశాడు, డబ్బు పంపిస్తే కేసు మాఫీ చేస్తాం" అని పోలీసుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌ను అస్సలు నమ్మవద్దని, ప్రభుత్వ సంస్థలు ఎప్పుడూ ఇలా డబ్బు డిమాండ్ చేయమని గుర్తుంచుకోవాలన్నారు. సైబర్ నేరాలను నివారించడానికి పాటించాల్సిన కీలక సూచనలను ఎస్సై యూనస్ అలీ వివరించారు. అపరిచితులు లేదా అనుమానాస్పద కాల్స్ , సందేశాలకు మీ బ్యాంకు వివరాలు, వ్యక్తిగత వివరాలు తెలియజేయవద్దన్నారు. ఫోన్‌లో ఓటీపీ, అలాగే ఓఎల్ఎక్స్, పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ-కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పకూడదన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609